




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 5 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 19 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## గ్రూప్-1 నియామకాలకు సుప్రీం కోర్టు లైన్ క్లియర్




# పదేళ్లు.. 20 వేల కోట్లు!



-బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూముల అమ్మకాల తీరిది..
-పర్యావరణ విధ్వంసం, జల వనరుల నిర్మూలన
-ఆకాశహర్మ్యాలతో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు
-అప్పటి లెక్కలన్నీ తీస్తున్న రేవంత్ సర్కార్
-ప్రజల ముందుంచి బీఆర్ఎస్‌ను నిలదీయాలని యోచన
-కేటీఆర్ 'భూములు వెనక్కి' వ్యాఖ్యలపై గరంగరం
-వెనక్కి తీసుకుంటామంటే పరిశ్రమలెలా అని ప్రశ్న
-హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతింటుందని ఆందోళన
-బీఆర్ఎస్ హయాంలో జరిగిన కోకాపేట్ భూముల
-వేలం రద్దుకు నిరుద్యోగుల ధర్నా.. కేటీఆర్‌పై ఫైర్

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):** 'రేవంత్ మాటలునమ్మి 400 ఎకరాల భూమిలో అంగుళం కూడా కొనకండి. మూడేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది మేమే. అప్పుడు ఆ భూముల్ని వెనక్కి తీసుకుంటాం. కాంగ్రెస్ సర్కార్ చెప్పిందని ఎవరైనా కొంటే డబ్బులు నష్టపోతారు" అంటూ గురువారం మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడుతున్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూముల అమ్మకాలపై వివరాలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆయా భూముల అభివృద్ధి క్రమంలో జరిగిన పర్యావరణ విధ్వంసం, గుట్టలు, నీటి వనరుల నిర్మూలన వంటి వివరాలనూ తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం సహా అస్మదీయ సంస్థలకు ఎంత విలువైన భూముల్ని కారుచౌకగా కేటాయించిందీ వివరాలను వెలికి తీస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వివరాలన్నిటినీ ప్రజల ముందు పెట్టాలని, కేసీఆర్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూముల అమ్మకాన్ని ప్రధాన ఆదాయ వనరుగా ఎలా మార్చుకున్నదీ ప్రజలకు వివరించే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు, ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేటాయించిన భూములను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెనక్కి తీసుకుంటామని చెబితే రాష్ట్రానికి పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వ్యాఖ్యలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు ఆదిలోనే చెక్ పెట్టాలని, అప్పుడు మాత్రమే హెచ్ఎండీఏ, టీజీఐఐసీ తదితర సంస్థల ద్వారా జరిగే ప్రభుత్వ భూముల అమ్మకాల పట్ల కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని కలిగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. లేకపోతే, ప్రభుత్వ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

# విద్యార్థులకు వర్సిటీలు భవిష్యత్తు కల్పించాలి

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను బోధించాలి
విద్యార్థులే కేంద్రంగా యూనివర్సిటీలు పనిచేయాలి
ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మారవద్దు
సమగ్ర మార్పులతో విధానపత్రం రూపొందించండి
వీసీలతో భేటీ, విద్యా కమిషన్ సమీక్షలో సీఎం



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నీ విద్యార్థులు కేంద్రంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీల్లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్థోమత లేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని, వారికి సరైన భవిష్యత్తు కల్పించేలా బోధన ఉండాలని అన్నారు. ఆర్థిక స్థోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేట్ యూనివర్సిటీల వైపు వెళ్తున్నారని తెలిపారు. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే బోధించాలని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పలు యూనివర్సిటీల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఆయా కోర్సులకు చెందిన ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలన్నారు. యూనివర్సిటీలను కొందరు ప్రొఫెసర్లకు పునరావాస కేంద్రాలుగా మార్చవద్దని అన్నారు. ఈ సందర్భంగా వీసీలకు తమ వర్సిటీల్లో ప్రొఫెసర్ల కొరత,

# ఉద్యోగాలిస్తేనే రాష్ట్ర ఏర్పాటుకు సార్థకత

**చదువుకున్న ప్రతి బిడ్డకు ఉపాధి అవకాశాలు..**
**రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అమలు'**
**112 మంది 'యాదాద్రి' నిర్వాసితులు, 51మంది డీఏవోలకు నియామక పత్రాలు**





**హైదరాబాద్, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):** యువతకు ఉద్యోగాలు ఇస్తేనే... తెలంగాణ ఏర్పాటుకు సార్థకత, అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజాప్రభుత్వం ముందుకెళ్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. చదువుకున్న ప్రతి బిడ్డకు ఉద్యోగ,

# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేందుకు పోటీ

బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు
అన్ని జిల్లాల్లోనూ నైపుణ్య శిక్షణ కేంద్రాలు: మంత్రి శ్రీధర్‌బాబు

**వరంగల్, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):** కొత్త పరిశ్రమలు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీలు పోటీ పడి అడ్డుకుంటున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. జంతువులు, పక్షులంటే తమకు మాత్రం ప్రేమ లేదా అని అన్నారు. పర్యావరణం గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు 2019లో వరంగల్ అజంజాహిమిల్లులో పెద్ద పెద్ద చెట్లను నరికి పార్టీ సభ పెట్టినప్పుడు గుర్తుకు రాలేదా అని మంత్రి ప్రశ్నించారు.



## చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు

బీసీ కోటా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టండి
కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీలో ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి



# అర కిలో కోత పెట్టినా మిల్లర్లు జైలుకే..

**ధాన్యంలో తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెడితే చర్యలు**
**శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం: పొంగులేటి**

**ఖమ్మం, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):** రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంలో తరుగు పేరుతో అర కిలో తీసినా ఆ మిల్లర్లను నేరుగా జైలుకు పంపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. రైతుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించబోమన్నారు. ఖమ్మం జిల్లాలోని బోదులబండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ సభలో ఆయన మాట్లాడుతూ.. రైతులను తరుగు పేరిట ఇబ్బందులు పెట్టే మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# విద్యార్థులకు వర్సిటీలు భవిష్యత్తు కల్పించాలి

భవనాలు, ఇతర వసతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకురాగా.. వర్సిటీల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వీసీలంతా వర్సిటీలవారీ సమస్యలు, ఉమ్మడి సమస్యలపై ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుతో సమావేశమై చర్చించాలని, తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.

జీవన నైపుణ్యాలు పెంపొందించాలి

రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ ఏర్పాటు కోసం సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యావ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని ప్రకటించారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావాల్సిన మార్పులపై రూపొందించే విధాన పత్రం విషయంలో వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని అన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్కరణలపై శుక్రవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫారాల పంపిణీతోపాటు యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, యంగ్‌ఇండియా స్కిల్ వర్సిటీల నిర్మాణాల గురించి సీఎం వివరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో ఆచరణ సాధ్యమయ్యేలా ఉండాలని సూచించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది బలంగా పడుతుందని, ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మెరుగ్గా రాణించగలరని పేర్కొన్నారు. కాగా, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యావ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ వెల్లడించారు.

సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు కల్యాణం ప్రారంభమవుతుండగా... ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. కాగా, భద్రాద్రి రాముడికి ముఖ్యమంత్రి అధికారికంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించడం రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఒకే ఒక్క సారి జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకే ఒక్కసారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. నిరుడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ... పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ముఖ్యమంత్రి సహా ఇతర ప్రజాప్రతినిధులెవరూ పాల్గొనలేదు. దశాబ్దం తర్వాత సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం రేవంత్ అధికారికంగా హాజరవుతున్నారు.

8న అహ్మదాబాద్‌కు సీఎం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 8న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు వెళ్లనున్నారు. రెండు రోజులపాటు అక్కడ జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాల్లో సీఎం పాల్గొననున్నారు. ఈ సమావేశాల తొలిరోజు దాదాపు 169 మంది పాల్గొంటారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఇక రెండో రోజు ఈ నెల 9న ఏఐసీసీ సభ్యులు, ఎంపీలు, వివిధ రాష్ట్రాల మంత్రులు, సీనియర్ నేతలు కలిసి 1725 మందితో ఏఐసీసీ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల్లో గెలిచేందుకు ఐదేళ్లపాటు కష్టపడాలని డీసీసీ అధ్యక్షులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. ఆరు నెలలు, ఏడాదిపాలు పనిచేస్తే సరిపోదని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాలని, రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వివిధ రాష్ట్రాలకు చెందిన 302 మంది డీసీసీ అధ్యక్షులు సమావేశానికి హాజరయ్యారు.

# ఉద్యోగాలిస్తేనే రాష్ట్ర ఏర్పాటుకు సార్థకత

ఉపాధి అవకాశాలు లభించాలన్నదే తమ అభిమతమని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని ఆశించే వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు చెందిన 112 మంది భూనిర్వాసితులకు జెన్‌కోలో ఉద్యోగాలు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వారితోపాటు డివిజనల్ అకౌంట్స్ అధికారులుగా ఎంపికైన 51 మందికి మాదాపూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భట్టి నియామకపత్రాలు ఇచ్చారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూనిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని గత పాలకులు చెప్పినా కార్యరూపం దాల్చలేదని గుర్తు చేశారు. పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్, తాను సమష్టిగా ఆలోచించి,భూనిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇచ్చిన మాటప్రకారం ఇప్పుడు 112మందికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు. ఇదే సందర్భంలో ఆర్థికశాఖలో 51 మంది డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజా ప్రభుత్వ పాలనలో 59,000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి, ప్రజలక్కు సేవ చేసే అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగాలు పొందలేని యువత కోసం రూ.9,000కోట్లతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి గ్రౌండింగ్ వరకు క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించామని, నిర్ణీత వ్యవధిలో పథకాన్ని అమలుచేస్తామని ప్రకటించారు. ఇటీవల దావోస్‌లో రూ.1.80లక్షలకోట్ల పెట్టుబడులకు సీఎం రేవంత్‌ఎంవోయూ చేసుకున్నారని, రానున్న రోజుల్లో ఆయా సంస్థల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్ విస్తరణలో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నామన్నారు. అభివృద్ధిలో దేశం, ప్రపంచంతో తెలంగాణ పోటీ పడుతోందన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తూనే పెట్టుబడి వ్యయం అధికంగా వెచ్చించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని పేర్కొన్నారు. "నేను 4 నెలల్లోనే పదవీ విరమణ చేసేవాడిని. మీరు 35 ఏళ్లు సర్వీసులో ఉంటారు. ప్రజలకు సేవలందించేందుకు పునరంకితం కావాలి" అని సూచించారు.

# పదేళ్లు.. 20 వేల కోట్లు!

ఉందని ప్రభుత్వ పెద్దలు భావిస్తునట్లు తెలుస్తోంది. వీటికితోడు, కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన ప్రభుత్వ భూముల అమ్మకాలు, పర్యావరణ విధ్వంసం తదితర వివరాలను బయటపెట్టి.. ఇప్పుడు ఆ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకోవచ్చా!? అంటూ బీఆర్ఎస్ నేతలను నిలదీయాలని ఆలోచిస్తున్నారు.

పదేళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా ఆదాయం

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్మేసి రూ.20 వేల కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించినట్లు ప్రభుత్వం లెక్కలు తీసింది. వీటిలో కోకాపేట, నియో పోలిస్ వంటి ప్రాంతాలు అత్యంత విలువైనవే కాకుండా అక్కడ కొండలు, గుట్టలు, చెట్లు, పొదలనూ తొలగించారని సమాచారం సేకరించింది. తన పాలనలో కేసీఆర్ కూడా రాష్ట్ర బడ్జెట్‌కు వాణిజ్య పన్నులు, లిక్కర్ అమ్మకాలతోపాటు ప్రభుత్వ భూముల అమ్మకాన్నే ప్రధాన ఆదాయ వనరుగా ఎంచుకున్నారంటూ గణాంకాలు సేకరించింది. 2015 నుంచి 2024 వరకు టీజీఐఐసీ భాగస్వామ్యంతోనూ, ప్రభుత్వమే నేరుగానూ సుమారు 342 ఎకరాల భూమిని వేలం వేసి.. రూ.9,031 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని నివేదిక సిద్ధం చేసింది. వాస్తవానికి, 650 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని వేలం పెట్టగా.. అందులో 342 ఎకరాల భూముల అమ్మకం మాత్రమే జరిగిందని, న్యాయపరమైన చిక్కులు, ఇతర కారణాలతో మిగిలిన భూమి అమ్మకం పెండింగ్‌లో పడిందని గుర్తు చేసింది. ఇక, 2018 నుంచి 2024 వరకు హెచ్ఎండీఏ ద్వారా ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేసి.. 1,445 ప్లాట్ల (7,81,612 చదరపు గజాలు)ను విక్రయించిందని, తద్వారా, రూ.11,875 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని సమాచారం సేకరించింది. వీటిలో కోకాపేట, నియో పోలిస్, బాచుపల్లి, మేడిపల్లి, మోకిల తదితర అత్యంత విలువైన భూములూ ఉన్నాయని పేర్కొంది. వెరసి, ప్రభుత్వ స్థలాల అమ్మకాల ద్వారా రూ.20,906 కోట్ల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుందని పేర్కొంది. హెచ్ఎండీఏ ద్వారా అమ్మిన ప్లాట్లలో ప్రభుత్వ భూములతోపాటు అసైన్డ్, ల్యాండ్ పూలింగ్ స్కీం ద్వారా సేకరించిన భూములూ ఉన్నాయి.

అన్నీ హాట్ కేక్ భూములే!

హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ద్వారా, ప్రభుత్వమే నేరుగానూ అమ్మిన భూములన్నీ బాగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనే ఉన్నాయి. కోకాపేట, గచ్చిబౌలి, బుద్వేలు, పుప్పాలగూడ, మణికొండ, నార్సింగి, నియో పోలిస్ వంటి ప్రైమ్ ఏరియాల్లోనే ఈ భూములున్నాయి. కోకాపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన భూమి రూ.వందల కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఇలా ప్రైమ్ ఏరియాల్లో ప్రభుత్వ భూములను తెగనమ్మిన బీఆర్ఎస్ నాయకత్వం.. ఆయా ప్రాంతాల్లో పర్యావరణకూ పాతరేసిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అవసరానికి మించి ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చి పర్యావరణంతోపాటు కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలనూ సృష్టించారని తప్పుబడుతున్నారు. కోకాపేట వంటి ప్రాంతాల్లో అదనంగా పదుల అంతస్తుల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి మరీ ప్రభుత్వ భూములను గత ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని గుర్తు చేస్తున్నారు. ఈ అంశాలన్నీ సవివరంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ పెద్దలు కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు.

# మోదీ యూనస్ భేటీ

**బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతకు భరోసా ఇవ్వాలి**
**ప్రజాస్వామ్య, సుస్థిర, సమ్మిళిత, శాంతియుత బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుంది**
**అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి: ప్రధాని మోదీ**
**షేక్ హసీనా అప్పగింతపై చర్చించిన యూనస్**
**బిమ్‌స్టెక్‌'ను బలోపేతం చేద్దాం**
**21 సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించిన మోదీ**
**సభ్య దేశాల చెల్లింపు వ్యవస్థలతో యూపీఐ అనుసంధానం**
**స్థానిక కరెన్సీలో వాణిజ్యానికి ప్రోత్సాహం**
**మోదీ 21 సూత్రాల ప్రణాళిక ప్రతిపాదన**
**బిమ్‌స్టెక్ సదస్సులో**
**బ్యాంకాక్ విజన్-2030కు ఆమోదం**

బ్యాంకాక్, ఏప్రిల్ 4: బిమ్‌స్టెక్ దేశాల చెల్లింపు వ్యవస్థలతో భారత యూపీఐని అనుసంధానించాలని ప్రధాని మోదీప్రతిపాదించారు. దీనిద్వారా సభ్య దేశాల మధ్య పర్యాటకాభివృద్ధితో పాటు వాణిజ్యం, పరిశ్రామిక రంగాలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకాక్‌లో శుక్రవారం నిర్వహించిన 6వ బిమ్‌స్టెక్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేయస్సును మరింత మెరుగుపరచడానికి ఈ ఫోరం ఒక ముఖ్యమైన వేదికగా మోదీ అభివర్ణించారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం అత్యవసరమని, దీనికోసం 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నానని అన్నారు. దీనిలో భాగంగా బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన 300మంది యువతకు భారత్‌లో ఏటా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐటీ రంగ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వేదికను సాంకేతికంగా బలోపేతం చేద్దామని మోదీ పిలుపునిచ్చారు.



సభ్య దేశాల మధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి బిమ్‌స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేయాలని, వార్షిక వ్యాపార సదస్సులు నిర్వహించడంతో పాటు స్థానిక కరెన్సీలో వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. విపత్తు నిర్వహణ, సహాయ, పునరావాసంలో సహకారం దిశగా బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజార్టర్ మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బిమ్‌స్టెక్ పరిధిని, సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. సభ్య దేశాలకు మానవ వనరుల శిక్షణ, నానో ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు, రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగం కోసం గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, నలంద యూనివర్సిటీల్లో బిమ్‌స్టెక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని, సభ్యదేశాలకు చెందిన దౌత్యవేత్తలకు ఏటా శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వామ్యం కోసం ఈ ఏడాది బిమ్‌స్టెక్ యంగ్ లీడర్స్ సమ్మిట్ నిర్వహిస్తామని, బిమ్‌స్టెక్ హ్యాకథాన్, యంగ్ ప్రొఫెషనల్ విజిటర్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కాగా, బంగాళాఖాతం ప్రాంతంలో భద్రత, సమ్మిళితత్వం పట్ల భాగస్వామ్య నిబద్ధతను సాకారం చేయడానికి బిమ్‌స్టెక్ సమావేశం బ్యాంకాక్ విజన్-2030ను ఆమోదించింది. థాయ్‌లాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఈ సదస్సుకు భారత్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక, భూటాన్ దేశాధినేతలు హాజరయ్యారు.

హిందువుల భద్రతకు భరోసా ఇవ్వండి

బిమ్స్‌టెక్ సదస్సు నేపథ్యంలో ప్రధాని మోదీతో బంగ్లాదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు యూనస్ బ్యాంకాక్‌లో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయొద్దని యూనస్‌ను మోదీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతకు భరోసా ఇవ్వాలని కోరారు. గతేడాది ఆగస్టులో హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నుంచి ఈ రెండు దేశాల నేతలు కలుసుకోవడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. సరిహద్దు భద్రతపై కూడా నేతలు చర్చించారు. బిమ్‌స్టెక్ అధ్యక్ష పదవిని చేపట్టిన బంగ్లాదేశ్‌కు మోదీ అభినందనలు తెలిపారు. కాగా, హసీనా అప్పగింతపై మోదీ, యూనస్ ఈ భేటీలో చర్చించారని విదేశాంగ శాఖ శుక్రవారం తెలిపింది. దీనిపై ఇప్పుడు ఇంతకుమించి వ్యాఖ్యానించడం సరికాదని ఆ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతో ప్రధాని మోదీ శుక్రవారం బ్యాంకాక్‌లో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా, బ్యాంకాక్‌లోని వాట్ ఫో ఆలయంలో విశ్రాంతి తీసుకుంటున్న భంగిమలో ఉన్న 46 మీటర్ల పొడవైన బుద్ధుడి విగ్రహాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. నాలుగు సింహాలతో కూడిన అశోక చక్రం ప్రతిమను మందిరానికి బహూకరించారు.

## అర కిలో కోత పెట్టినా మిల్లర్లు జైలుకే..

రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో రేవంత్‌రెడ్డి సర్కారు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని నడిపిన పెద్ద మనిషి రూ.7.19లక్షల కోట్ల అప్పులు చేసి పోయాడని, ఆయన చేసిన అప్పులు తీర్చుకుంటూ ఎన్నికల హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం కట్టుకాచారంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, అనంతనగర్‌లో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న 33/11కేవీ విద్యుత్తు సబ్-స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేందుకు పోటీ

శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర యువత భవిష్యత్తుకు పరిశ్రమలు తీసుకొచ్చి, లక్షలాది మందికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు 33 జిల్లాల్లోనూ నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన విద్యార్థులు 25 లక్షల నుంచి 30 లక్షల మంది వరకు ఉన్నారని, వారందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు. నిరుద్యోగులకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. దీంతో పాటు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిలో నిరుద్యోగులు తమ అర్హతలతో నమోదు చేసుకుంటే.. వివిధ కంపెనీలు తమకు కావాల్సిన వారిని నేరుగా ఎంపిక చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు కంపెనీలకు ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 నియామకాలకు సుప్రీం కోర్టు లైన్ క్లియర్

ఢిల్లీ: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ జాబితా టీజీపీఎస్సీ విడుదల చేసింది.త్వరలో టీజీపీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనుంది.కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ ప్రభుత్వం జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది.

## చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్):**
పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు బీజేపీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. శుక్రవారం పార్లమెంట్‌లో హోంమంత్రిత్వశాఖ కార్యాలయంలో అమిత్‌షాతో కృష్ణయ్య సమావేశమయ్యారు.

విద్యా ఉద్యోగాల్లో జనాభాకనుగుణంగా బీసీల రిజర్వేషన్లు 27 నుంచి 56 శాతానికి పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగానే బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పనకు బీసీ చట్టం తేవాలన్న ఆర్.కృష్ణయ్య.. ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. బీసీల డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అమిత్‌షా తనకు హామీ ఇచ్చారని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్):**
జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ మరియు (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు %స్త్రశీఎఎంఅశీష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000/లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు.

ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు.

కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..





**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్మాజీ చైర్మన్ కొత్వాల..**
**పాల్వంచలో రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకంలో పాల్గొన్న కొత్వాల..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ లో గల చౌక దుకాణాన్ని కొత్వాల సందర్శించారు. తెల్ల రేషన్ కార్డు దారులకు పంపిణి చేస్తున్న సన్న బియ్యంను కొత్వాల పరిశీలించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల బాగోగుల కోసం ప్రభుత్వం తోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గతంలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణి చేసేవారని, గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని కొత్వాల అన్నారు. ప్రజలు సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు
ఎస్ విఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, దేవి లాల్, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, పైడిపల్లి మనోహర్, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, ఎస్ కె చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, పులి సత్యనారాయణ, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్ధన్, షేక్ బాషా, రాములు నాయక్, గండమల్ల రాము, లింగ్య నాయక్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ఎండి షఫి, ఆర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డిలు ఓబీసీల దీక్షకు సంఘీభావం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు.చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్,రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ ఛైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు.మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సందర్భంలో ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే ఇవ్వాలని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్ అమలునకు కేంద్రంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే తమ పార్టీ బీఆర్ఎస్ రాజ్యసభలో సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు హామీనిచ్చారు.ఈ దీక్షలో విప్లవ సామాజికవేత్త భండారి గంగాధర్, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి,




సామాజిక విప్లవనేత గడ్డం మోహన్ రెడ్డి,రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు కాపర్తి కుమార్ గార్గే,బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ, ఓబీసీ ఆజాదీకి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ..






ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పొంగులేటి యువసేన కమిటీ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ఏప్రిల్ 3 4 5 తేదీలలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండో రోజు కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఖమ్మం వర్సెస్ కృష్ణ జిల్లా, బోడియా తండా వర్సెస్ చంద్రు తండా ఈ పోటీని ఎస్సైలు దివ్యశ్రీ , శ్రీధర చారి టాసు వేచి ప్రారంభించారు.2 వ రోజు ప్రారంభమైన కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. సాగుతున్న పోటీల్లో నువ్వా నేనా అన్నట్టు రసవత్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి (భర్త) ముద్ర బోయిన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు దంతాల శ్రీనివాసరావు, అంబాల నాగేశ్వరరావు, అయిత గాని నాగరాజు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మద్దెల విజయలక్ష్మి, కొండ విజయ , శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి-లక్ష్మీనారాయణ, అయితే గాని నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య ఐతగాని రాంగోపాల్ మద్దెల ఉపేందర్ గోపి లక్ష్మయ్య అని రంగయ్య మొక్క రమణ,
గోపి లక్ష్మయ్య అంబాల శరత్ సింహాద్రి రంగయ్య గోపే రాంబాబు కత్తి వెంకన్న కొండ వెంకన్న (టీచర్) గోపి రవి, బాలబోయిన గోపీ కాసాని వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు దివంగత ఉప ప్రధాని జగ్జీవన్ రాంకు ఘన నివాళులు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)

దివంగత మాజీ ఉప ప్రధాని బాబూ
జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.అంటరానితనం, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా అణగారిన వర్గాలకు అండగా జీవితాంతం పోరాడిన సామాజిక విప్లవకారుడు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5వతేదీన బీహార్ రాష్ట్రంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి అంచెలంచెలుగా ఉప ప్రధాని స్థాయికి
ఎదిగారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన జాతీయోద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడిన యోధుడని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.చట్టసభల సభ్యుడిగా 50 ఏండ్ల సుదీర్ఘ కాలం కొనసాగి ప్రపంచ రికార్డు సృష్టించిన మహానేత జగ్జీవన్ రామ్ రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా,ఉప ప్రధానిగా, రక్షణ, రవాణా, రైల్వే, కమ్యూనికేషన్, వ్యవసాయ,ఆహార, కార్మిక,ఉపాధి శాఖల మంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.ఆ మహనీయుడి స్ఫూర్తితో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎస్సీల సముద్ధరణకు పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పారని, విదేశాలలో ఉన్నత కోర్సులు చదువుకోవాలనే యువతకు 20 లక్షల చొప్పున,దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి 10లక్షల చొప్పున ఉచితంగా సాయమందజేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.జగ్జీవన్ రామ్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి స్వయంగా అంచెలంచెలుగా ఎదిగిన ఆయన జీవిత చరిత్రను చదివి ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని యువతకు ఎంపీ రవిచంద్ర హితోపదేశం చేశారు.



# రూ.2.50 లక్షల ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కడియం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 04:**
మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ శేఖర్ ఆనారోగ్యంతో భాదపడుతుం డగా, చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండల కేంద్రంలో శుక్రవారం అతనికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, చెంచు రమేష్, కావటి బాస్కర్, అరూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనం పై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల తొలగింపు

**నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయిం చిన ఎమ్మెల్యే మదన్మోహన్**




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని వెల్లు ట్ల గ్రామంలో గతకొన్నిసంవత్సరాలుగా పా ఠశాల భవనంపై నుండి ప్రమాదకరంగా వి ద్యుత్ తీగలు ఉన్న ఎవరూ పట్టించుకోలే దు ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకు డు వెల్లుట్లసంతోష్ కుమార్ ఎమ్మెల్యే మద న్మోహన్ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిం చాలని విద్యుత్ అధికారులను ఆదేశించా రు విద్యుత్ అధికారులు వెంటనే నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదకరంగా ఉ న్న విద్యుత్ తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించారుఈసందర్భంగా వెలుట్ల సం తోష్ కుమార్ గ్రామ ప్రజల తరఫున ఎమ్మె ల్యే మదన్మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# పన్నులు చెల్లించి...గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించండి..

**డిఎల్ పిఓ జివిఎస్ నారాయణ**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 /తల్లాడ ( అక్షరంన్యూస్)**



పన్నులు చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి జి వి ఎస్ నారాయణ కోరారు. శుక్రవారం తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేయడానికి వచ్చి, పత్రికా విలువలతో మాట్లాడుతూ.. కల్లూరు డివిజన్ పరిధిలో 90 శాతం పన్నులు వసూలు చేశామన్నారు, తల్లాడ మండలం లో 90.93, ఏన్కూరు మండలంలో 88.16, సత్తుపల్లి మండలంలో 91.45, కల్లూరు మండలం లో 93.57, పెనుబల్లి మండలంలో 92.73, వేంసూరు మండలంలో, 92.33% పన్నులు వసూలు చేశామన్నారు, తల్లాడ గ్రామపంచాయతీ పరిధిలో 36 లక్షలు వసూలు చేశామని, ఇంకా 4,50,000 వసూలు చేయాల్సి ఉంది, గత సంవత్సర బకాయి 1,30,000 ఉన్నాయి, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, ఈవో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి భవన్లో బీసీ సమావేశం లో పాల్గొన్న..తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ సంజీవరెడ్డి భవన్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో బీసీ విజయవంత సభకు భారీ జన సమీకరణకు ఎక్కువ విధంగా జన సమీకరణ చేయాలని సంజీవరెడ్డి భవన్లో బీసీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...పాల్గొన్న. .

**తల్లాడ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /తల్లాడ4 (అక్షరంన్యూస్)**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం లో రైల్వే స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కృష్ణవంశీ, తల్లాడ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, కల్లూరు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని ఈరోజు చదువుకున్న చదివే రేపటి మన భవిష్యత్తుకు బాటలు వేస్తుందని విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో రాజకీయాల్లో రాణించాలని ఆయన ఆశిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగిందని ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా విద్యాబోధన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్, లక్ష్మి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల పోచమ్మ ఆలయాలకు బోనాలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మౌ లాన్ ఖేడ్ గ్రామంలోశుక్రవారం ఘనంగా బోనాలుసంబరాలనుజరుపుకున్నారుగ్రామం లో ఉదయం నుండే మహిళలు యువతు లు ముస్తాబై కొత్త కుండనుఅలంకరించి బో నంగాసిద్ధంచేశారుఅనంతరం గ్రామంలో డ ప్పుల చప్పుళ్లతో మహిళలు బోనాలు తల పై పెట్టుకుని పోచమ్మ దుర్గమ్మ నల్ల పోచ మ్మ ఆలయాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు పెట్టిన మహిళలు ముత్యాల పోచమ్మ తల్లికి జై అమ్మ చల్లగ చూడు పంటలు బా గా పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాల ని నినాదాలు చేస్తూపూనకాలుపూనీ ఆడు తూ పాడుతూ అమ్మవారి ఆలయాలకు చే రుకుని పూజలు నిర్వహించారు ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామం లోనియువతీ యువకులుఅంబేద్కర్ యూ త్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకు లతో పాటు యువజన సంఘాలు నాయ కులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ 'మోడల్' ఇంటి నిర్మాణం పనుల పరిశీలన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఏప్రిల్ 04:**
మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇం దిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు శుక్రవారం పరిశీలించారు. కార్య, క్రమంలో మాజీ జడ్పీటీసీలు బొల్లం అజయ్ మణికంఠ, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లోనే శ్రావణ్ కు మార్. నామాల బుచ్చయ్య, గాదె మహేందర్ రెడ్డి, చెంచు రమేష్ గొట్టం కరుణాకర్ రెడ్డి, మినుముల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఐటీ, ఎన్ఐఈఎల్ఐటీల మధ్య ఒప్పందం



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :**
మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సాంకేతిక విద్య, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడానికి కీలకమైన అడుగు వేస్తూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ (అవగాహన పత్రం) ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ భాగస్వామ్యం సాంకేతిక విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధిని పెంచడానికి, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, బూట్‌క్యాంప్‌లు నిర్వహించడానికి, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఏర్పడిందని తెలిపారు. ఈ ఎంఓయూపై ఎన్ఐఈఎల్ఐటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జయరాజ్ యూ కిడవ్, ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి సంతకం చేశారు. ఈ ఒప్పందం ఎంజీఐటీ, ఎన్ఐఈఎల్ఐటీలు కలిసి విద్య, పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ, నిర్మాణాత్మకమైన, నైపుణ్య-ఆధారిత కార్యక్రమాలను నిర్వహించడానికి సహాయపడుతుందని తెలిపారు.ఈ ఒప్పందం భారతదేశంలో సాంకేతిక విద్యను పరిశ్రమకు అనుగుణంగా ముందుకు తీసుకువెళ్ళే కీలకమైన దిశను నిర్దేశించడానికి తోడ్పడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ సమర్థ్ సౌజన్యంతో మహిళలకు కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ఏప్రిల్-04(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ సమర్థ్ కార్యక్రమం సౌజన్యంతో మహిళలకు తొలి విడత కుట్టుపని శిక్షణా విజయవంతంగా నిర్వహించామని. ఈనెల 15 నుండి ప్రారంభించనున్న రెండో విడత శిక్షణా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వర్ రెడ్డి కోరారు. శిక్షణ అనంతరం ఇచ్చే సమర్థ్ సర్టిఫికెట్ తో స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు
ప్రభుత్వ సబ్సిడీ రుణం పొందవచ్చునని తెలిపారు.
18- 40 సం.ల లోపు వయసు. కనీస విద్యా అర్హత 7వ తరగతి. ఆసక్తిగల మహిళలు ఆధార్ కార్డు కుల గుర్తింపు పత్రము, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో టైలరింగ్ శిక్షణ ఇంచార్జి సునీతను(9959340498) సంప్రదించాలని కోరారు

# బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 ( అక్షరంన్యూస్)**
ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# క్వార్టర్ ఓనర్స్ దౌర్జన్యం నిరసిస్తూ ఒక్కరోజు బందును ప్రకటించిన వ్యాపారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపెల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈరోజు స్థానిక రామగుండం కార్పొరేషన్ ఏరియా మేదర్ బస్తి రోడ్డు సింగరేణి క్వార్టర్లను సంస్థ ఆధీనపరచుకోగా ఖాళీ చేసినటువంటి క్వార్టర్లను సింగరేణి సంస్థ కూల్చి వేయడం జరిగింది క్వార్టర్లకు ఆనుకొని ఉన్న చిరు వ్యాపారస్తులకు చెందినటువంటి షెటర్స్ కిరాయి పెంపుదల కోసమని క్వార్టర్ ఓనర్స్ వచ్చి దౌర్జన్యం చేస్తూ కిరాయి పెంచకపోతే షాపులు ఖాళీ చేయాలని బెదిరిస్తూ షాపులకు తాళం వేశారని కిరాయిదారులు ఆరోపించారు. అందుకు నిరసన గా కిరాయిదారులందరూ రోడ్డుపై బైఠాయించి తమ షాపులను స్వచ్ఛందంగా ఒకరోజు పాటు బందుకు పిలుపు ఇచ్చారు.

# సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 04 అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ కు భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.
సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లులో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక
టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్
కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్ధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా
చౌక ధరల దుకాణాల కు సన్న బియ్యం తరలించామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమామిడి పాఠశాలను సందర్శించిన ఖిలా షాపురం ఉపాధ్యాయులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 04 :**
మండలంలోని ఖిలాషాపురం ఎంపీపీస్ ఉపాధ్యాయలు అయినవోలు మండలం ఒంటిమామిడిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సందర్శించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందని గత పది సంవత్సరాలుగా పాఠశాల కోసం వారు చేస్తున్న అభివృద్ధి తెలుసుకుందామని అలాగే ఖిలాషా పురం పాఠశాల కూడా అభివృద్ధి చేసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కే చంద్రమౌళి, చంద్రమోహన్, మహేష్,శశాంకు రజిత,గీత, కోమల,ఆసిన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు


# ఆస్తి పన్ను చెల్లింపులో ప్రజల నుంచి స్పందన

**జ్యోతి నగర్ ఎన్ టి పి స ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను ఏప్రిల్ 30 లోపు చెల్లించేవారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం రాయితీ ప్రకటిస్తూ జారీ చేసిన ప్రకటనకు అద్భుత స్పందన లభిస్తున్నది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని లక్ష్మీ నగర్ లో ఐదు అస్సెస్ మెంట్ లకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ 74400/- చెల్లించాల్సి ఉండగా ఐదు శాతం రాయితీ రూ 3700/- మినహాయించగా రూ 70,295/- చెల్లించారు. అలాగే మరో వ్యాపార సంస్థ నిర్వాహకులు రూ 97,850/- చెల్లించాల్సి ఉండగా ఐదు శాతం రాయితీ రూ 4893 /-పోనూ రూ 92, 957/- చెల్లించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ వారిని అభినందించారు. పన్ను చెల్లింపుదారులు ఐదు శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంధర్భంగా డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు,శంకర్ రావు,ఖాజా ఉన్నారు.



# బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శిని సన్మానించిన బీఆర్ ఎస్ నాయకులు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :**
రంగారెడ్డి జిల్లా ఉప్పర్ పల్లిలో రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయ స్థానం అడ్వకేట్ బార్ అసోసియేషన్ కు జరిగిన అంతర్గత ఎన్నికలలో ముఖ్య కార్యదర్శిగా జీ.బందయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు మణికొండ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధనరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం తమ బాధ్యతలను విధి విధానాలతో స్వీకరించిన శుభ సందర్భంలో అతనికి శుభాకాంక్షలతో పాటు సముచితంగా పుష్పగుచ్చం సమర్పించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీక్, ఎర్రోళ్ల కుమార్, హరిబాబు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రోవర్ స్కౌట్ లీడర్లకు సత్కారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీ వివేకానంద కాన్సెప్ట్ హై స్కూల్ వార్షికోత్సవం కార్యక్రమంలో అర్జీ . 1 ఏరియా సివిల్ డిపార్ట్ మెంట్, వాల్ ఆపరేటర్ గా పని చేస్తున్న సింగరేణి ఉద్యోగి శ్రీ కుందూరు బుచ్చయ్య ని (రోవర్ స్కౌట్ లీడర్) మరియు ఎం. గట్టు మల్లు (సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్)ను శ్రీ వివేకానంద కాన్సెప్ట్ స్కూల్ ఆవరణలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. వీరు ఇరువురు కుడా క్లిష్టమైన కోవిడ్ సమయంలో రెడ్ జోన్ ఏరియాలో సింగరేణి ద్వారా ఉద్యోగుల క్వార్టర్ లకు నిత్యావసర సరుకులను సరఫరా చేయటం జరిగింది. మరియు సింగరేణి రెస్క్యూ లలో క్లిష్టమైన పరిస్థితుల్లో వారి అమూల్యమైన సేవలు అందించినందుకు గాను శ్రీ వివేకానంద కాన్సెప్ట్ హై స్కూల్ వార్షికోత్సవం కార్యక్రమంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సుగుణ దేవి సీతారామాచార్య పాల్గొన్నారు.

## విశ్వభారతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**పిల్లలకు పేరెంట్స్ టీచర్స్ రెండు కళ్లలాంటి వారు... ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయకిరణ్**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విశ్వభారతి హై స్కూల్లో యూకేజీ పూర్తి చేసుకుని ప్రైమరీ క్లాసు కు వెళ్తున్న 115 విద్యార్థులకు శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎన్టివిసి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ బంగారపు యాదగిరి గౌడ్ ముఖ్య అతిథి ఎస్సై ఉదయ్ కిరణ్ జ్యోతి ప్రచురణ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మనం ఏ విత్తనం నాటితే అలాంటి ఫలాలే వస్తాయని కావున చిన్ననాటి నుండే మంచి ఆలోచన విధానాన్ని మంచి ప్రవర్తనను అలవాటు చేయాలని పిల్లల ముందు. మంచి మాటలు మాట్లాడాలని, మొబైల్స్ ఫోన్స్ కు అలవాటు చేయొద్దని తెలిపారు. చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు పిల్లల కోసం టైం కేటాయించడం లేదని తప్పనిసరిగా కేటాయించవలసిన అవసరం ఉన్నదని చిన్నారులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ల లాంటివారని ఇద్దరు కలిసి ప్రయత్నిస్తేనే మనము ఎలా కోరుకుంటే అలా తయారవుతారని తెలిపారు, అనంతరం యూకేజీ చదివి పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఎస్సై ఉదయ్ కిరణ్ గారు యూకేజీ పట్టా మరియు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## ఎఫ్సిఐ ఎలకలపల్లి గేటు ను రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేయొద్దు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎఫ్ సి ఐ ఎల్కలపల్లి గేట్ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేయవద్దని స్థానికులు జిల్లా కలెక్టర్ ను కోరారు. విలీనం చేస్తారనే వదంతుల దృష్ట్యా ఈ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను వివరించి ఈ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగానే కొనసాగించాలనే గ్రామస్తుల అభిప్రాయం మేరకు బండి సాయికుమార్, దబ్బెట భాను చందర్, దబ్బెట చరణ్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది అని నాయకులు వివరించారు

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా,) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్:** అర్జీ-2 ఏరియాలోని వకీల్ పల్లిలో సీనియర్ అసిస్టెంట్ గడ్డం సతీష్ జయశ్రీ, కుమారుడు రేయాన్ష్ మొదటి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం , దాత గడ్డం సతీష్ జయశ్రీ లకు అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్, అంబటి చిరంజీవి, సంధి శ్రీనివాస్ రెడ్డి,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేకల రవికుమార్ ప్రథమ వర్ధంతికి హాజరైన సమతా సైనికులు



**జ్యోతి నగర్ఎన్టిపిసి, ఏప్రిల్ 04: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కార్పొరేషన్ మూడవ డివిజన్ జంగాలపల్లి గ్రామానికి చెందిన మేకల రవికుమార్ గత సంవత్సరం వడదెబ్బతో మృతి చెందారు. వారి ప్రథమ వర్ధంతిని గురువారం నాడు జంగాలపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా మేకల రవికుమార్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. సమతా సైనిక్ దళ్. సమతా ఫౌండేషన్ ల ద్వారా అండగా ఉంటామని భరోసా నింపారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు కుమ్మరి యువరాజ్. ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు. ముడిమడుగుల సురేష్. చీమల ఆనంద్. జుమ్మిడి శాంతి కుమార్. చందనగిరి శివ ప్రసాద్. గూడూరి లవన్ కుమార్. ఆత్రం హరీష్. మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఈఎస్ఐ డిస్పెన్సరీలో మెరుగైన వైద్యం

# మందులు అందుబాటులో ఉంచాలి

**– సిఐటియు వినతి పత్రం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఈఎస్ఐ డిస్పెన్సిరిలో కార్మికులకు వారి కుటుంబాలకు అవసరమైన మందులు సమకూర్చి, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి నాంసాని శంకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఎన్టిపిసి ఈఎస్ఐ డిస్పెన్సరీని యూనియన్ కమిటీ బృందం సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూల్యాబ్ లో పేషెంట్స్ కు వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే కిట్స్ లేవని,ఫార్మసీలో మందులు లేవని, ముఖ్యంగా ఐదు నెలల నుండి బిపి ,షుగర్ కు రెగ్యులర్ గా వాడే మందులు లేక పేషెంట్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వేలాది రూపాయలు వెచ్చించి బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్, రైల్వే, బసంత్ నగర్, మున్సిపల్, వివిధ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు 39 వేల ఐపీ, వారి యొక్క కంట్రిబ్యూషన్ ప్రతినెల లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని, కానీ డిస్పెన్సిరిలో ప్రభుత్వం మందులు సప్లై చేయకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే డిస్పెన్సరీలకు మందులను సమకూర్చి, కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని, బీపీ షుగర్ పేషెంట్లకు క్రమం తప్పకుండా ప్రతినెల మందులు సమకూర్చాలని, దానికి అనుగుణంగా గవర్నమెంట్ మూడు నెలల ముందుగానే ఇండెంట్ పెట్టి డిస్పెన్సరీలకు క్రమం తప్పకుండా మందులు సప్లై చేయాలని డిమాండ్



చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధులు ఈఎస్ఐ డిస్పెన్సరీ ని హాస్పిటల్ గా మార్చి, కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులందరినీ సమకూర్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.కమిటీ బృందంలో యూనియన్ నాయకులు ఎం రామాచారి, దండ రాఘవరెడ్డి, టి రవిందర్ ,జి నాగభూషణం, బి దేవేందర్, లక్ష్మణమూర్తి, సిహెచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 ఏరియా అధ్వర్యంలో లింగాపూర్ గ్రామములో "మెడికల్ క్యాంపు"



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామములో శుక్రవారం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ "మెడికల్ క్యాంపు" నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో సాదారణ జబ్బులు, మధుమేహం, బీపీ యొక్క లక్షణాలు, దుష్ప్రభావాలు మరియు నివారణ చర్యల గురించి పలు సూచనలు సలహాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ కారం పద్మ తెలియజేస్తూ సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి మరియు మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించడం జరిగినది. సాదారణంగా దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించడం జరిగింది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చు అని నివారణ-నియంత్రణ కు సంబందించిన వివిధ మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు తమ ఆరోగ్య పరిరక్షణ కొరకు మెడికల్ చేకప్ చేశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్..

**– మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటంతో పాటు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో, ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరం యువత స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన బాధ్యతగా నామ పేర్కొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించండి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా ఇన్చార్జ్ అల్జాపురం శ్రీనివాస్ అన్నారు. ప్రతి కార్యకర్త ఇళ్లపై బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు నిబంధనలు పాటించి కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు.పెద్దపల్లి బిజెపి జిల్లా స్థాయి సమావేశం స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ శారధానగర్ లో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా అల్జాపురం శ్రీనివాస్ ,పెద్దపల్లి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి ఈ కార్యక్రమాల రాష్ట్ర కమిటీ సభ్యులు వెర్రవెల్లి రఘునాథ్ రావు బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పాల్గొని మార్గనిర్దేశనం చేసారు...ఇంకా నాయకులు బల్మూరి అనిత, చల్లా నారాయణ రెడ్డి,కన్నం ఎంకన్న .కిమ నిర్వాహకులు కోమల మహేష్ మండల అధ్యక్షులు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రియల్ 5న జరిగే నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు జయప్రదం చేయండి ..

**సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**



మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం (బివికె) మరియు భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 5వ తేదీ మొదటి శనివారం ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు.మెడికల్ క్యాంపు లో ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , మూర్ఛ వ్యాధి, మరియు పక్షవాతం, కంటి , ముక్కు, చెవి, గొంతు తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వీరు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు.వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది.

## ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం

# దరఖాస్తుల గడువు పొడగింపు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిఆఫ్ లైన్ లో ఎంపిడిఓ లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి**

**లిలిరాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 04 అక్షరం న్యూస్**

రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్ లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని, ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటిపారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100% సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 చదువు సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకానికి అభ్యర్థుల వయసు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లెదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,



కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు దారి చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దిగజారుతున్న భాష విలువలు

## నాయకుల నుంచి యూ ట్యూబ్‌ల వరకు అదే తంతు.

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. ఏప్రిల్ 4.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

ఉద్యమ కాలంలో మొదలైన నాయకుల తిట్ల సంస్కృతి ఆ తరువాత కూడ కోన సాగుతుంది. ఇదేమో కొత్త దనం అన్నట్లుగా కొందరు యూట్యూబర్లు కూడ ఇదే భాష ప్రయోగం చేస్తున్నారు. వీరిని చూసి అమ్మాయిలు సైతం సిగ్గు లేకుండా బూతులు మాట్లాడటం అదొక ఫ్యాషన్ లాగా మారిపోతుంది. దేశ భాషలందు తెలుగు లెస్స అని నానుడి వాక్యాన్ని పూర్తిగా సాంస్కృతికి విరుద్ధంగా దిగజారుస్తున్నారు. తెలంగాణ తెలుగులో ఆప్యాయతలు నిండి ఉంటాయి, గ్రామీణ ప్రాంతంలో సైతం మనుషుల మధ్యన ఏర్పడ్డ బంధుత్వ వరుసలతో ఎంతో అనురాగం కొట్టొచ్చినట్లుగా వ్యక్తం అవుతుంటాయి. అలాంటి మమకారం నిండిన భాషను వక్రీకరించడం విచారకరం.యూట్యూబ్ చానెళ్ళ లో ఒకరి కంటే ఎక్కువగా మరొకరు తిట్లను భూతులను ప్రమోట్ చేస్తున్నట్లు ఆ పోటీ పడటం,దీనికి తోడు రీల్స్ పేరు తో జరుగుతున్న తంతాంగం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎవరికి వారే హీరో / హీరోయిన్ లెవెల్ లో తెగ రీల్స్ చేస్తు భాషా మర్యాద ను పాటించడం లేదు. మన తెలంగాణ సభ్యత, సంస్కారం,మన సంస్కృతి, గురించిన పట్టింపు లేకుండా కేవలం కొంత స్వలాభం కోసం భాష ను ఇలా వక్రీకరించడం తగదు.కొన్నిరేటింగ్ కోసం ఇలా భాష ను దిగజార్చడం తెలంగాణ సంస్కృతికి విరుద్ధం.నాయకుల తో సహ భాష ప్రయోగాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక రాజకేయ నాయకుల పరంగా చూస్తే, నూతన ప్రభుత్వ ఏర్పాటు రోజు నుంచి ప్రతి పక్షాలు రెచ్చగొట్టడం,అందుకు పాలక పక్షం ధీటుగా స్పందించే ప్రక్రియ లో భాష మర్యాదలు దిగ జారుతున్నాయి.ప్రతిపక్ష పార్టీ నాయకులు పాలక పక్ష రాష్ట్ర మంత్రులతో పాటు ముఖ్య మంత్రిను సైతం రెచ్చగొడు తూ, చేస్తున్న విమర్శలకు దీటుగా పాలక పక్షం నాయకులు స్పందించడంలో వాడే భాష దారి తప్పుతుంది. ఆ భాష ప్రయోగం నాయకుల స్థాయికి తగ్గట్టుగా లేదు. తమను విమర్శించిన, వారిని అంతే ధీటుగా, అదే భాషలో జవాబు చెబుతున్నట్టు సర్ది చెప్పుకున్నా,ఒక తప్పును మరో తప్పు తో సర్ది చెప్పలేమని అర్థం చేసుకోవాలి. జనాకర్షణ నాయకులు గా ఎదగాలంటే ముందుగా భాష ను అదుపులో పెట్టుకోవాలి. గత పాలకులు ఇదే తరహా భాష వాడటం గమనించవచ్చు, అందుకు వారు మూల్యం చెల్లించుకున్నారనే విషయం మరచి పోకూడదు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతున్నారంటే వినడానికి ఇంపుగా అర్థవంతంగా ఉండాలి కానీ తిట్ల పురాణం విన్నట్లుగా ఉండకూడదు. ప్రబుత్వ పనితీరు ప్రజాభీష్టం మేరకే ఉన్నా, ప్రతిపక్షాలు చేస్తున్న జిమ్ముక్కుల్లో పాలక పక్షం ఇరుక్కున్నట్టుగా కనబడుతుంది.






చట్ట సభల్లో కూడా ఇదే తరహా భాష వాడటం, కొంత వినడానికి ఎబ్బెట్టుగా ఉండటం తో పాటు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయనే విషయాన్ని గమనించాలి.ఈ భాష వక్రీకరణ ను అడ్డుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న, విజయ ల కుమారుడు చి : వినోద్ కుమార్చి ల సౌ స్వాతి ల వివాహ రిసెప్షన్ లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు వరకు బీసీ ఎస్సీ ఎస్టీ యువతీ యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినరాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని, అంతేకాకుండా రెవెన్యూ వ్యవస్థను గ్రామాలలో పటిష్ట పరచడానికి, పారదర్శకమైన పాలన అందించడానికి ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను వ్రాత పరీక్షల ద్వారా శీఘ్రమే నియమించే అవకాశం ఉందని, దీనికి యువకులు సంసిద్ధత కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని, ఇంతకంటే అవకాశం మళ్ళీ రాదని, యువతకు ఉద్యోగ అవకాశాలు గాని, పేదలకు సగటు మానవునికి ఆర్థిక అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న విజయ, సాయి, అద్వానీ అనిత, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య, బోడ గణేష్ బోడరాజు, ధరావత్ బీమా, శంకర్ మరియు తదితర బంధువులు యువకులు పాల్గొన్నారు.

## యాసంగి లోను సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల..**
**నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

యాసంగి పంట కొనుగోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతుబంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా మనిషి 'వాజ్‌పేయి..

## ఆయన సంక్షేమ పథకాలే నేటికీ కొనసాగుతున్నాయి.. మాజీ శాసనసభ్యులు మార్తినేని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

మహా మనిషి 'వాజ్‌పేయి..ఆయన సంక్షేమ పథకాలే నేటికీమాజీ శాసనసభ్యులు మార్తినేని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు కొనసాగుతున్నాయి అన్నారు.ఖమ్మంలో ఘనంగా అటల్ జయంతి వేడుకలు నాటి బీజేపీ నేతలకు ఘన సన్మానం.మహా మనిషి, మహనీయుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అని, ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ కొనసాగుతూ కోట్లాది మంది పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆదర్శనీయంగా ఉన్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావులు పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఖమ్మం గట్టయ్య సెంటర్‌లో జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాజ్‌పేయి అధికారంలో ఉన్నప్పుడు ఖమ్మం జిల్లా బీజేపీలో పని చేసిన సీనియర్ నేతలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామూహిక వందేమాతర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు గర్వనీయమని, ముఖ్యంగా ఆయన ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి తన మార్క్‌ను చాటుకున్నారని కొనియాడారు. నేటికీ వాజ్‌పేయి పథకాలకు ప్రజల్లో తీవ్ర ఆధరణ ఉందని, అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మహనీయుడు అటల్ బిహారీ వాజ్‌పేయి సంక్షేమ పథకాలను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని కొనియాడారు. ఇక పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వలన ఆలస్యమయ్యాయని, ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా జిల్లాలో బీజేపీ సత్తా చాటడానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని కోరారు.





ముఖ్యంగా బూత్‌లెవల్ నుండి కార్యకర్తలు శక్తివంచన లేకుండా బీజేపీ గెలుపుకు కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో కలిసి కుయుక్తులు పన్నేందుకు సిద్ధంగా ఉందని, ఆఎత్తులను తిప్పికొట్టి ఖమ్మం జిల్లాలో బీజేపీ సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇక ఖమ్మం జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా వేల్పుల సుధాకర్, కో కన్వీనర్లుగా ఎర్లగడ్డ రమణారావు, సుదర్శన్ మిశ్రా, వేణుగోపాల్ రెడ్డి, నెల్లూరి బెనర్జీలను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్‌పేయి కాలం నాటి సీనియర్ నాయకులు సామినేని రాఘవులు, వెంపటి లక్ష్మీనారాయణ, సంబంగి భాగ్యలక్ష్మీ, గొట్టపు రామ్మోహన్‌రావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, గెల్లా చక్రపాణి, కె.వెంకన్న, దోకుపర్తి రవీందర్, గుత్తా వెంకటేశ్వర్లు, కొటేరు మోహన్‌రెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్య, వక్కలంక సుబ్రమణ్యం, పల్లపు వెంకన్న, రాంచందర్, వజ్రాల వేమరెడ్డి, మద్దినేని వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, గొర్రె రసం చందర్, బెల్లం మురళి, ఉన్నం వెంకన్న, కన్నేటి కోటయ్య, ఏనుగు నాగిరెడ్డిలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీతలు తమ అనుభవాన్ని గురించి పలు సూచలను చేశారు. ఈ కార్యక్రమంలో గెంటేల విద్యాసాగర్, దొంగల సత్యనారాయణ, ఇవి.రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, నున్నా రవి, తక్కెళ్లపల్లి నరేందర్, నరేందర్‌రావు, వెంకటేశ్వరరావు, విజయరాజు, శీలం పాపారావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**శ్రీ రామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు..**
**రాబోయే 7 రోజుల్లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు..**
**పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు..**
**నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో**
**రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.. మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రోడ్డు నిర్మాణ పనులను 10 రోజులలో ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో పర్యటించి ప్లాన్ నిధులు 3 కోట్లతో చేపట్టిన రాయగూడెం – తక్కెళ్లపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రోడ్లు దెబ్బతిన్నాయని, తాత్కాలిక రోడ్ల మరమ్మత్తు, విద్యుత్ లైన్ లు పునరుద్ధరణ, ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలకు పరిహారం, ఇసుక మేటలు వచ్చిన పొలాలకు సైతం నష్ట పరిహారం అందించామని అన్నారు.పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్ల పైగా రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. జంక్షన్ నుంచి కట్టుకాచారం వరకు 3 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు టెండర్లు పూర్తి చేశామని, రాబోయే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కట్టుకాచారం నుంచి బుట్లగుంట వాగు వరకు 2.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. కట్టుకాచారం నుంచి తక్కెలపాడుకు 2 కోట్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు 41.5 లక్షలు మంజూరు చేశామని, రోడ్డు నిర్వహణకు కోటి 68 లక్షలు, గ్రామం మొత్తం మీద 6 కోట్ల 61 లక్షల పనులు మంజూరు చేశామని, వీటిని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని అన్నారు.రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే బస్సు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వారం రోజుల్లో రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత బహు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 వేల మెగావాట్ల న్యూక్లియర్ రియాక్టర్ ప్రాజెక్ట్ కోసం
# ఎన్టిపిసి గ్లోబల్ టెండర్ జారి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఎప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సాంప్రదాయ ఇంధన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి శరవేగంగా పెంచడానికి ఎన్టిపిసి దూకుడు పెంచింది. ఇప్పటికే సోలార్ పవర్ లో పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతుండగా అను విద్యుత్తు రంగంలో కూడా అడుగు పెట్టింది. ఒకప్పుడు అను విద్యుత్ అంటే భయపడే రోజులు పోవడంతో ఈ ప్రాజెక్టులకు సులభంగా అనుమతులు లభించే అవకాశం ఉంది. మరింత చౌకగా విద్యుత్ అందించడానికి అను విద్యుత్తు ఎంతో దోహదపడుతుంది.

15 వేల మెగావాట్ల అణు ప్రాజెక్టు కోసం ఎన్ టి పి సి అంతర్జాతీయ భాగస్వామ్యాలను కోరుకుంటుంది.

మొత్తం 15 గిగావాట్ల సామర్థ్యం కలిగిన అణు విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడానికి భాగస్వాములను ఆహ్వానిస్తూ ఎన్టిపిసి సంస్థ గ్లోబల్ టెండర్ జారీ చేసింది. ఈ చొరవ భారతదేశ అణుశక్తి రంగాన్ని విస్తరించడానికి మరియు బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఈ టెండర్ ప్రెషరైజ్డ్ వాటర్ రియాక్టర్ (%ూఔ=%) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని నిర్దేశిస్తుంది మరియు ప్రతిపాదిత ప్లాంట్లకు జీవితకాల అణు ఇంధన సరఫరాకు హామీ ఇస్తుంది.

కఠినమైన సమ్మతి మరియు నియంత్రణ పర్యవేక్షణ... ఎన్ టి పి సి అన్ని సంభావ్య బిడ్డర్లు తమ తమ ప్రభుత్వాల నుండి ఆమోదాలను పొందాలని మరియు వారి ప్రతిపాదిత సాంకేతికతలకు అవసరమైన అన్ని లైసెన్స్‌లను పొందడంతో సహా భారతదేశ నియంత్రణ చట్రాన్ని పాటించాలని కోరుతుంది. ఈ పరిస్థితి ప్రాజెక్ట్ యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను మరియు దాని అణుశక్తి రంగంలో కఠినమైన పర్యవేక్షణకు భారతదేశం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

భారతదేశ అణు వృద్ధి లక్ష్యాలు... పస్తుతం, భారతదేశం ఎనిమిది గిగావాట్ల స్థాపిత అణు సామర్థ్యాన్ని కలిగి ఉంది, దీనిని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నిర్వహిస్తుంది. 2032 నాటికి ఈ సామర్థ్యాన్ని 20 గిగావాట్లకు పెంచాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలికంగా, భారతదేశం తన స్వాతంత్ర్య 100వ వార్షికోత్సవం సందర్భంగా 2047 నాటికి అణు విద్యుత్ ఉత్పత్తిని 100 గిగావాట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 1962 అణుశక్తి చట్టం అణు విద్యుత్ ఉత్పత్తిలో ప్రైవేట్ పెట్టుబడులను పరిమితం చేసింది. అయితే, ఇటీవలి ప్రభుత్వ చొరవలు అణు బాధ్యత చట్టం మరియు అణుశక్తి చట్టానికి సవరణలు రాబోయే కాలంలో ఉన్నాయని, భారతదేశ అణు రంగంలో అంతర్జాతీయ సహకారం మరియు పెట్టుబడులకు మార్గం సుగమం అవుతుందని సూచిస్తున్నాయి.

అంతర్జాతీయ అణు ఒప్పందాలను పునరుద్ధరించడం...భారతదేశం గతంలో వెస్టింగ్‌హౌస్, హిటాచి మరియు %ూా=జుూా% వంటి ప్రపంచ సంస్థలతో పౌర అణు ఒప్పందాలలో పాల్గొంది. అదనంగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇటీవల ఆస్ట్రేలియాతో యురేనియం దిగుమతి చేసుకోవడానికి ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అయితే, చట్టపరమైన మరియు నియంత్రణ పరిమితుల కారణంగా ఈ ఒప్పందాలపై పురోగతి నిలిచిపోయింది. ఫిబ్రవరిలో ఇటీవలి ప్రభుత్వ ప్రకటన ఈ అడ్డంకులను తొలగించడానికి మరియు అణు సహకారాలను సులభతరం చేయడానికి విధాన సవరణల గురించి సూచించింది. అణు సహకారానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, భారతదేశం మరియు యునైటెడ్ స్టేట్స్ %ఖూ%-భారతదేశం 123 పౌర అణు ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయడానికి అంగీకరించాయి. ఎస్ ఎం ఆర్ టెక్నాలజీ బదిలీకి హోల్టెక్ ఆమోదం పొందిందిఅమెరికాకు చెందిన హోల్టెక్ ఇంటర్నేషనల్, చిన్న మాడ్యులర్ రియాక్టర్ () టెక్నాలజీని భారతదేశానికి బదిలీ చేయడానికి యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ నుండి ఆమోదం పొందింది. మార్చి 26, 2025 నుండి అమలులోకి వచ్చే ఈ అధికారం, హోల్టెక్ తన భారతీయ అనుబంధ సంస్థ హోల్టెక్ ఆసియాతో పాటు టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్ లిమిటెడ్ మరియు లార్సెన్ - టూబ్రో లిమిటెడ్ తో కలిసి పనిచేయడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఆమోదం అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటం మరియు సైనిక ప్రయోజనాల కోసం లేదా అణ్వాయుధాల అభివృద్ధి కోసం సాంకేతికతను ఉపయోగించడాన్ని నిషేధించడం వంటి కఠినమైన షరతులతో వస్తుంది.

అధికారం ప్రస్తుతం NPCIL, NTPC లేదా %AERB% లను ప్రత్యక్ష తుది వినియోగదారులుగా అనుమతించదు. భారతదేశం ఇంకా దాని ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలకు విస్తరణ నిరోధక హామీలను అందించలేదు. ఈ సంస్థలను చేర్చడానికి హోల్టెక్ భవిష్యత్తులో దాని అధికారాన్ని సవరించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి.

భారతదేశ అణు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం.. ఎన్టిపిసి యొక్క ప్రపంచ బిడ్డింగ్ ప్రక్రియ భారతదేశ అణు విద్యుత్ రంగాన్ని విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇండో-యుఎస్ అణు ఒప్పందాలలో పురోగతులు మరియు హోల్టెక్ యొక్క సాంకేతిక బదిలీ ఈ లక్ష్యాన్ని మరింత బలపరుస్తాయి. పి డబ్ల్యూ ఆర్ సాంకేతికతను విస్తరించడంతో పాటు, ఈ చొరవలు స్థిరమైన అణు ఇంధన సరఫరాకు దీర్ఘకాలిక నిబద్ధతను నిర్ధారిస్తాయి. భారతదేశ నియంత్రణ చట్రం సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే, చట్టాలను సవరించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడం ప్రపంచ నిశ్చితార్థం వైపు మార్పును సూచిస్తుంది. %స్త్రతీశీష.ఱఱ% నివేదించిన ప్రకారం, ఎన్టిపిసి బిడ్లను మూల్యాంకనం చేస్తుండగా, హోల్టెక్ తన భాగస్వామ్యాలను ముందుకు తీసుకువెళుతోంది. భారతదేశ అణు విస్తరణ భవిష్యత్తును నిశితంగా పరిశీలిస్తారు. ఈ పరిణామాలు మరింత బలమైన మరియు స్వావలంబన కలిగిన అణు విద్యుత్ మౌలిక సదుపాయాలకు వేదికగా నిలుస్తాయి.

## తీర్థాల...మారెమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు..

### - ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియాను నియమించారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాస రావు, వీర్ల వెంకటేష్, అజ్మీర వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బాణోతు భాస్కర్, బి. కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావును ఎంపిక చేశారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగుతారు. తమ పై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవుల రాజిరెడ్డిని కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్.



**మెదక్, / నర్సాపూర్, / ఏప్రిల్, 04 / అక్షరం న్యూస్ - :**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని అందోల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ నియమితులైన ఎండి ఆసిఫ్ హుస్సేన్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తనను ఆత్మ కమిటీ డైరెక్టర్ నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆత్మ కమిటీ డైరెక్టర్ నియమించినందుకు జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి డి సీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ హకీమ్ కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, యువజన నాయకులు మణిదీప్, సిరిపురం గ్రామ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘనలో జరిమానా.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేట మండల గండిపల్లి కి చెందిన బాణోతు బూలి మరియు బాణోతు ఈర్య కు గతంలో గుడుంబా కేసులో తహసీల్దారు ముందు బైండోవర్ అయి ఇటీవల మరల గుడుంబా తయారీ చేస్తూ పట్టుబడి బైండోవర్ నిభందనలు ఉల్లంఘించినందుకు తహసీల్దార్ శ్రీ అనంత రెడ్డి ఆదేశానుసారం 50,000/- జరిమానా విధించడం జరిగిందని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు.మరల గుడుంబా తయారీ చేసినా, అమ్మినా తదుపరి పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వీరు మరల గుడుంబా నేరానికి పాల్పడితే ప్రభుత్వ లబ్ది పథకాలు నిలిపివేస్తామని తహసీల్దార్ శ్రీ అనంత రెడ్డి హెచ్చరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

కొణిజర్ల మండల పరిధిలోని చిన్న మునగాల గ్రామానికి చెందిన వడ్డానపు రాజా కవిత ల కుమారుడు వెస్లి అన్న ప్రాసన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను హాజరై అక్షింతలేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాపగంటి చిన్న బాబు పిట్టల వెంకటేశ్వర్లు కిరణ్ సంగేపు నరేష్ అర్జున్ వెంకన్న లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మార్గదర్శి, మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరించిన మాసం రంజాన్ మాసం.

**షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్.**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 4 / అక్షరం న్యూస్ -**

సృష్టికి సృష్టి కర్త ఎవరో తెలుపుతూ, చావు పుట్టుకల నడుమ మానవ జీవిత మర్మాన్ని తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ నెల అని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామం లోని "మస్జీద్- ఏ - ఖుబా" లో ఆయన మాట్లాడుతూ, మన ఈ జీవితం శాశ్వతం కాదని, ఇక్కడ మనకు లభించిన హోదా, ధనం, సంతానం, జ్ఞానం ప్రతిది ఒక పరీక్ష కోసమని, వాటిని మంచి కోసం, సాటి మానవుల హితం కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సకల చెడులకు దూరంగా ఉంటూ, కపటం ద్వేషం పైగా ప్రకోపం , కల్మషం లేని మంచి మానవతా విలువలు కలిగిన మంచి మనిషిగా మలచడం కోసమే రంజాన్ ఉపవాసాలు అని తెలిపారు.మనందరికీ దేవుడు ఒక్కడే అని, మనసంతా పరస్పరం సోదరులం అని, సాటి వారికి కష్టం నష్టం కలిగించకుండా జీవించడమే నిజమైన దైవభక్తి అని తెలిపారు.ఖురాన్ మానవులందరి కోసం అవతరించింది అని, దాని బోధనలకు అనుగుణంగా జీవిస్తే ఇహపరాల సాఫల్యం సిద్ధిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జీద్ ఇమామ్ మౌలానా మజహర్, మస్జీద్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్, సోనూ, అజహర్, షబ్బీర్, షమీం, షాకీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము(నిధులు) కేంద్రానిది..
# సోకు(పేరు) రాష్ట్రానికి....

### సన్న బియ్యం పంపిణీపై బీజేపీ ధ్వజం... కరోనా నుండి 90 లక్షల మందికి అందిస్తున్న ఘనత మాదే..
### రాష్ట్రంలో కమ్యూనిస్టులు కనుమరుగవుతున్నారు. హస్తానికి ప్రత్యామ్నాయం కమలమే...
### మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు కరోనా కాలంలో వ్యాప్తంగా సుమారు
### 90 లక్షల కుటుంబాలకు రేషన్ అందిస్తున్న... ఘనత బీజేపీకే దక్కుతుంది..
### రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని దర్మారావు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**

సొమ్ము(నిధులు) కేంద్రానిది..సోకు(పేరు) రాష్ట్రానికి....సన్న బియ్యం పంపిణీపై బీజేపీ ధ్వజంకరోనా నుండి 90 లక్షల మందికి అందిస్తున్న ఘనత మాదే రాష్ట్రంలో కమ్యూనిస్టులు కనుమరుగవుతున్నారు.హస్తానికి ప్రత్యామ్నాయం కమలమే మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు కరోనా కాలం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 లక్షల కుటుంబాలకు రేషన్ అందిస్తున్న ఘనత బీజేపీకే దక్కుతుందని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని దర్మారావు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో సరఫరా చేసే రేషన్ బియ్యానికి ఒక కిలో కలిపి అదేదో రాష్ట్ర ప్రభుత్వమే పంపిణీ చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శించారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ధర్మారావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 49 లక్షల పైచిలుకు ఆన్‌లైన్ సభ్యత్వాలు, 41వేల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలతో పెద్ద పార్టీగా బీజేపీ రూపాంతరం చెందుతుందన్నారు. గత పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. బీజేపీ పాలనలో బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళాలోకానికి అధిక ప్రాధాన్యతనిచ్చి అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నియంతృత్వ పాలనను చూస్తున్న ప్రజలు ఇప్పటికే పొరపాటున పట్టం కట్టామని ఆందోళన చెందుతున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీకే మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు హామీల్లో రైతు భరోసా కనుమరుగైందని, కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగువేల రూపాయల పింఛన్ అటకెక్కిందని, గత ప్రభుత్వాలు ఇచ్చిన నోటిఫికేషన్లు చూపించి ఉద్యోగాల జాతర అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని కాంగ్రెస్ నేతలనుద్దేశించి విమర్శించారు. ఇక ఫీజు రీయంబర్స్‌మెంటు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల ప్రయివేటు యాజమాన్యాలు విద్యార్థులను పెడుతున్న ఇబ్బందులకు ఉరికొయ్యలకు వేలాడే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ఇక రేవంత్‌రెడ్డి శని, ఆదివారాల్లో ఢిల్లీ నుండి పాలన చేస్తూ రాష్ట్రాన్ని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్%-%కాంగ్రెస్‌లు బొమ్మ బొరుసు పార్టీలని, విమర్శించారు. ఇక హైదరాబాద్‌లో జరుగుతున్న హెచ్‌యూసీ గురించి ప్రస్తావిస్తూ అడవిని అమ్ముకొని కోట్లు దన్నుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని, సుప్రీం తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ గడీల పార్టీ అని, దొరల పార్టీ అని, భూస్వాముల పార్టీ అని ఇలా అనేక రకాలుగా నియంతృత్వ పాలన కొనసాగిస్తూ ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. గత సంవత్సర కాలం నుండి స్థానిక సంస్థల ఎన్నికలు జరుగకుండా సాకులు చూపడమే అందుకు నిదర్శనమన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 స్థానాలకే పరిమితం చేసిన తెలంగాణ ప్రజలు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని పాతాళానికి తొక్కి, బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నెల్లూరి కోటేశ్వరరావుని ఈ సందర్భంగా ధర్మారావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, సన్నే ఉదయ్ ప్రతాప్, గెంటేల విద్యాసాగర్, నున్నా రవి, కూసంపూడి రవీందర్, ఈవి.రమేష్, వేల్పుల సుధాకర్, విజయ్‌రాజ్, చింతమళ్ల వీరస్వామి, తాటికొండ రవి, కొదుమూరి రాజయ్య, తక్కెళపల్లి నరేందర్ తదితరులున్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా..**
**నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి..**
**సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్...**






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4( అక్షరంన్యూస్)**
రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,లి సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ -క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన..**
**నాణ్యమైన ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధనకు అవకాశం...వైరా పట్టణంలో యంగ్ ఇండియా**
**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంకు అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**
విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు, ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్రేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌలిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌలిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని, క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇంచార్జి మన్నే సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి కొత్తగూడెంకు వచ్చిన కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జి మన్నే సతీష్ ను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో చేపట్టిన ర్యాలీలో కొత్వాల పాల్గొన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమంలో సతీష్ తో కలిసి మకొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల వెంట పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కి ధీటుగా తయారు చేయాలి

**– మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 04(అక్షరం న్యూస్ )**
హుస్నాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా మొదటగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కి ధీటుగా తయారు చేయాలని అన్ని రకాల మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ లు చేపట్టి వారిలో ఉన్న అసంతృప్తి తొలగించింది. అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచండి. మీకు మద్దతుగా నేనుంటా అని భరోసానిచ్చారు. ప్రతి గ్రామంలో తల్లిదండ్రులను కలిసి ఉపాధ్యాయులు ఒక భరోసా ఇవ్వండి.. పది మంది ఉపాధ్యాయులు ముప్పై మంది విద్యార్థులు ఉంటే అసహేతుకంగా ఉంది. విద్యార్థుల సంఖ్యను పెంచి పోటీత్వతన్ని పెంచేలా శ్రమ పడండి. మీతో పాటు నేను వస్తా అని మంత్రి హితవు పలికారు. అందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చిన వాళ్ళమే. ఉపాధ్యాయులు ఎన్నో ట్రెయిన్డ్ పరీక్షలు రాసి వచ్చారు.. ప్రభుత్వం యిన్ని మౌలిక వసతులు కల్పిస్తున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. రేపు తెలంగాణ భవిష్యత్ కి మీరే ఆస్తి, అందరూ బాగా చదువుకోవాలి. మీ తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు. తల్లిదండ్రులకు ,విద్యార్థులు పుట్టిన ఊరుకు మంచి పేరు తేవాలి. బాగా చదువుకొని భవిష్యత్ కి పునాదుల బాట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్, పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ -చేసిన మంత్రి పొంగులేటి..**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**
మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసంను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**– ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 04:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిర ద్యోగ యువత పాలిట వరమని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరగారి ప్రీతమ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంను ఆయన శుక్రవారం సందర్శించి రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మండలంలోని కోమల్ల గ్రామంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఇచ్చిన పాడి గేదెల పథకం యూనిట్ను సందర్శించి అబ్దిదారులతో మాట్లాడి లాభనష్టాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతమ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకంను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాదించాలని అన్నారు. మీ-సేవ సెంటర్లో లో దరఖాస్తు ఫీజు కింద రూ.100 తీసుకుంటున్నారని కొందరు య వకులు చైర్మన్ దృష్టికి తీసుక రాగా, రూ.45 మాత్రమే తీసుకోవాలని, ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి మి సేవ నిర్వహకులు రూ.45 కంటె ఎక్కువ తీసుకుంటే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మాధవీలత ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి -నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)**
సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలం అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార దిశగా ముందుకు సాగుదాం





- **ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో గెలుపొంది రాజ్యాధికార దిశగా ముందుకు సాగుదాం**
- **ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో గెలుపొంది ముదిరాజుల ఐక్యత చాటాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు నీలం మధు అన్నారు శుక్రవారం ముస్తాబాద్ కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ అధ్యక్షతన ముస్తాబాద్ మండల ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ముదిరాజ్ కుల బాంధవులు పట్టణ కేంద్రంలో డిజె సౌండ్ల మధ్య భారీ ఆత్మీయ సమ్మేళన ర్యాలీని చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలం మధు, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, ముదిరాజ్ చొక్కాల రాము తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు హాజరయ్యా రు ముందుగా సభ వేదిక వద్ద సభ అధ్యక్షులు పిట్ల రామ్ గోపాల్ ఆధ్వర్యంలోజ్యోతి రావు పూలె సావిత్రి బాయి పూలె చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ముదిరాజ్ కుల బాంధవులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన సామాజిక వర్గం ముదిరాజులేనని పేర్కొన్నారు. ముదిరాజులు ఐక్యమత్యంగా లేకపోవడంతోనే రాజకీయంగా, ఆర్థికంగా ఎదగలేక పోతున్నారని వెల్లడించారు. ముదిరాజులు ఏకమైతే ప్రభుత్వాలనే గద్దె దింపవచ్చని వెల్లడించారు. ముదిరాజులు ఐక్యమత్యంతో ఉంటూ విద్యలో ముందుకు సాగినప్పుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముదిరాజులు కలిసికట్టుగా ఉండి రానున్న స్థానిక సంస్థల్లో ఇతర కులాలను కలుపుకొని అన్ని స్థానాలలో అత్యధిక శాతం గెలుపొందాలన్నారు. అప్పుడే రాష్ట్రంలో తమ సత్తాను చాటుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ముదిరాజులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న బీసీడీ నుంచి ఏ లోకి మార్చే అంతవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను సాధించుకుందామని నీలం మధు పేర్కొన్నారు. తమ గ్రామాలలో ఫిషరీస్ లో జరుగుతున్న ఇబ్బందుల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని మధు వెల్లడించారు. ముదిరాజులు తమలో విభేదాలు పెట్టుకొని విడిపోయినప్పుడు ఇతరులకు లాభాలు జరుగుతున్నాయని ముఖ్యంగా గమనించాలని సూచించారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరము కృషి చేద్దామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సీనియర్ హైకోర్టు న్యాయవాది డి ఎల్ పాండు, బీసీ స్టేట్ కన్వీనర్ చెన్నవేని రాము, డి ఎఫ్ సి ఎస్ ప్రెసిడెంట్ చొప్పరి రామచంద్రం, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పరీక్ష హనుమాన్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి షాడ శ్రీనివాస్, కోశాధికారి రంజాన్ వెంకటేష్, నాయకులు గజ్జల రాజు, రంజాన్ నరేష్, ముచ్చర్ల శ్రీనివాస్, గీస, బిక్షపతి, గొడుగు శంకర్, గీస శంకర్, సీనియర్ పాత్రికేయులు కర్ణాల భద్రాచలం, వివిధ మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు అన్నారు శుక్ర వారం ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు స దాశివనగర్ మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రను ఘనం గా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్లా రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహ న్ తోపాటు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీత మ్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు భారీ సంఖ్యలోపాల్గొన్నారుఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు జ్యోతిరావ్ పూలే సా విత్రి బాయిపూలే గౌతమ బుద్ధుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూ లమాలలు సమర్పించి ఘనంగా నివాళుల ర్పించారు అనంతరంవారిఆశయాలను స్మ రించుకుంటూరాజ్యాంగపరిరక్షణకు తాము కట్టుబడి ఉందామని ప్రకటించారుఅనంత రం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడు తూభారత రాజ్యాంగంప్రతిపౌరుడికి సమా న హక్కులనుసమానఅవకాశాలు కల్పించే గొప్పప్రతీకఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం అ లాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యతఅని అన్నారుఈ పాద యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాం గ విలువలపై జరుగుతున్న దాడులను ఎ దుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు యువజన సంఘాలు గ్రామస్థులు పె ద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావా లని పిలుపునిచ్చారు

## 108లో ప్రసవం – తల్లీబిడ్డ క్షేమం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -04(అక్షరం న్యూస్ )

పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యలోనే మగ శిశువుకి జన్మనిచ్చింది. ఈసంఘటన ఆదివా రం జరిగింది. ముస్తాబాద్ మండలంలోని నామపూర్ గ్రామానికి చెందిన స్రవంతి పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో పురిటినొప్పులు అధికము కావడం తో వెంకటాపూర్ గ్రామం ప్రధాన రహదారి ప్రక్కన మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో వారిని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డి. మహేష్ పైలట్ పి .మహేష్ సహాయం తో అంబులెన్స్ లో చాకచక్యంగా డెలివరీ చెయ్యడం పై అంబులెన్స్ సిబ్బందిని కుటుంబ సభ్యులు ఆసుపత్రి వారు అభినందించారు

## ఆపదలో మేము సైతం అన్న స్నేహితులు మృతుడి కుటుంబానికి 43 వేలు వితరణ



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04(అక్షరం న్యూస్ )

ఓదెల గ్రామానికి చెందిన రాచర్ల శంకర్ ఇటీవల బ్రెయిన్ డెడ్ తో చనిపోయిన విషయం తెలిసిందే మృతి చెందిన రాచర్ల శంకర్ కుటుంబ సభ్యులకు తన స్నేహితుడు కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మేము సైతం అని 43 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఏం సతీష్ ఐ స్వామి జి మహేందర్ టి కుమార్ డి రవీందర్ ఈ రాజేష్ ఎం సాయి జి శ్రీను ఆర్ రవి ఎస్ తిరుపతి బి సతీష్ పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనివి..ఎస్సై దికొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04(అక్షరం న్యూస్) పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేసి బదిలీపై లక్షట్ పేట పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళుతున్న. ఏ ఎస్ ఐ. సుధాకర్ ను ఘనంగా సన్మానించిన ఎస్సై దీకొండ రమేష్ మరియు తోటి సిబ్బంది ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా అనేక సేవలు అందించిన మీ సేవలు మరువలేనివని ఉద్యోగరీత బదిలీలు తప్పవని ప్రభుత్వం ఎక్కడికి బదిలీ చేసిన వెళ్లాల్సిందేనని అన్నారు మీరు ఎక్కడ ఉన్నా మంచి పేరు తెచ్చుకొని ప్రజలకు సేవ చేయాలని కోరారు ఈ సందర్భంగా ఏఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ ఇన్ని రోజులు అందరితో అన్యోన్యంగా ఉండి ఉద్యోగరీత్యా బదిలీపై వెళుతున్నందుకు చాలా బాధగా ఉంది అయినా తప్పడం లేదు ఉద్యోగరీత్యా ఎక్కడికి బదిలీ చేస్తే అక్కడికి వెళ్లడమే ప్రభుత్వం ఉద్యోగం అంటేనే ఒక గడియారం లాంటిది స్థిరంగా ఒక కాడ ఉండలేని పరిస్థితి ఇక్కడ పని చేసినంత కాలం నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు

## మోహిని కుంట లో ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిన ఏళ్ళ బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

ఉచిత సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి అన్నారు శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని మోయనుకుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సన్నబియాని పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మోహిని కుంట గ్రామ శాఖ అధ్యక్షులు బండి లక్ష్మీపతి రాజ నర్సు మెర్గు సతీష్ పోషమ్మల అనిత పల్లాటి సుధాకర్ మంద నవీన్ బీ ల్లం స్వామి వారాల దేవయ్య నితిన్బితదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ లకు శ్రీమంతాలు



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గాంధనగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకి శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్బంగా గర్భిణీలకు పోషకాహార పదార్థములు, పండ్లు అందించారు. అలాగే గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార పదార్థములు, ఐరన్ ఎక్కువగా వుండే పదార్థములు తీసుకోవాలని, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి గర్భిణీలకి సూచించారు.

ఈకార్యక్రమంలో సీపీడీవో నర్సింగరాణి, మండల సూపర్ వైజర్ శశి కిరణ్మయి, హెల్త్ స్టాఫ్ సీఎచ్వో వెంకటస్వామి, ఏఎన్ఎమ్ పుష్ప, ఆశాలు పద్మ, వనజ, వసంత,సుమలత,అంగన్వాడీ టీచర్లు దేవమణి, సుశీల,లలిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు కో- కన్వీనర్



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

.రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో-కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు ఆయనను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు

## ప్రమీల కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4/ తల్లాడ (అక్షరంన్యూస్)

పెనుబల్లి: పాత కారాయగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతనిప్పు సత్యం మేనకోడలు ప్రమీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# కంభంపాటి భాగ్యమ్మ కి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా ఘన నివాళి..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: పట్టణంలోని ఇటీవల మృతి చెందిన కంభంపాటి మల్లికార్జున మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి ఘన నివాళులు ఆర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్న బిజెపి




- ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి
- గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న దృష్టికి తీసుకురావాలి
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ చిగురుమామిడి ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్)
ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహ్యాం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరాల రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెల్ల దొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మన అందరికీస్ఫూర్తి ప్రదాత అని,భారతదేశ ప్రజలకు ఏం ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర ఫలాలు అందాలంటే రాజ్యాంగం రక్షించబడాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీని స్మరించుకుంటూ జై బాపు,రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసాం,బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.నవాబుపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మండల ఇన్చార్జ్ గడ్డం విలాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగే పరుశరాములు,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,వంగరమల్లేశం,మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య,పూదరి వేణు గౌడ్,వడియాల సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే మేకల పరుశరాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,అందే సురేష్,బోయిని నరేష్,బోయిని వంశీకృష్ణ,మల్లారెడ్డి,బొమ్మగాని పరశురాములు,కలవల రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవాలయ 60 వసంతాల వేడుక లో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: కిష్టారం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవాలయం స్థాపించి 60 వసంతాలు అవుతున్న సందర్భంగా జరుగుతున్న పూజా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి ఆశీర్వచనములు తీసుకొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొన్నారు.

# కరకట్ట పనులు ఆలస్యంపై మండిపడ్డ తుమ్మల

**అధికారులకు ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చిన మంత్రి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్ : గోదావరి వరదల నుండి భద్రాచలం పట్టణంలోని ప్రజలు మరియు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను మరియు రవాణా మార్గానికి ఇబ్బందులు లేకుండా కొత్తగా చేపడుతున్న కరకట్ట పనుల నిర్మాణములో అలసత్వం వహిస్తున్నందుకు సంబంధిత ఇరిగేషన్ శాఖ ఎస్సీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత ఎస్సీలకు ఆదేశించారు.శుక్రవారం నాడు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులోని కొత్తగా నిర్మాణం చేపడుతున్న స్లూయిస్ పనులను ఆయన పరిశీలించారు. సంవత్సర కాలం నుండి పనులు సరిగా జరగడం లేదని జరగకపోవడానికి కారణం తెలపాలని ఎస్సీలపై ఆయన మండిపడుతూ మే 31 నాటికి కంప్లీట్ కావాలని, ఈసారి గోదావరి వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు కానీ భద్రాచలం పట్టణం ప్రజలు కానీ ఎవరు ఇబ్బందులు పడకూడదని అందుకు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అన్నారు. పాత కరకట్ట స్లూయిస్ పాయింట్ నుండి ఇప్పుడు నిర్మాణం జరిగే కరకట్టవరకు ఎత్తు పెంచాలని అలాగే పర్మనెంట్ గా మోటార్లు బిగించాలని ఆటోమేటిక్ సెటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కరకట్ట నిర్మాణం పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే శ్రీరామనవమి కాగానే జిల్లా కలెక్టర్ ను సంప్రదించి సమస్య పరిష్కరించుకొని వెంటనే పనులు ప్రారంభించాలని, నిర్లక్ష్యం వహించే ఎస్సీలు డీఈలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదేం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఇరిగేషన్ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెదురుగట్ట 3వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకి శ్రీమంతము కార్యక్రమం

- వెదురుగట్ట 3 వ అంగన్వాడీ కేంద్రం లో జరిగిన
- శుక్రవారం సభ కార్యక్రమం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్ )
చొప్పదండి మండలంలోని వెదురుగట్ట లోని 3 వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకి శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. అలాగే శుక్రవారం సభ కార్యక్రమంని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పోషకాహార పదార్తములు, పండ్లు అందించారు. అలాగే గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార పదార్తములు, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి గర్భిణీలకి సూచించారు. అలాగే శుక్రవారం సభ కార్యక్రమంలో భాగంగా పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం, పిల్లల ఎత్తు, బరువుల గూర్చి తల్లులకు వివరించారు.

# ఖమ్మం లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన బిజెపి తల్లాడ మండల నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4/ తల్లాడ (అక్షరంన్యూస్)
ఖమ్మం లోని పార్టీ ఆఫీసు నందు జరిగిన సమావేశంలో తల్లాడ మండలం కు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల వేమ రెడ్డి ని సన్మణించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మాచినేని ధర్మారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల వేమిరెడ్డి లాంటి నాయకులు ముందు నుండి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు , తేజవత్ బాలాజీ నాయక్ , రాయల రమేష్, ఉద్దగిరి రామారావు,సంగీతం సాయిచంద్ , చౌడ నాగేశ్వరరావు, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉరేసుకొని మహిళా ఆత్మహత్య



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ - 04(అక్షరం న్యూస్ )
అనారోగ్య సమస్యలతో ఓ మహిళ ఉరేసుకున్న సంఘటన ముస్తాబాద్ మండలము బంధన్ కల్ గ్రామం లో చోటు చేసుకుంది . ఎస్సై గణేష్ కథనం ప్రకారం.. బదనకల్ గ్రామానికి చెందిన పాతూరి మల్లవ్వ (54) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది, పూర్తిగా నయం కాలేదని బాధపడుతూ... పొలం వద్ద చెట్టుకు తాడుతో ఉరేసుకుని చనిపోయిందని తెలిపారు మృతురాలికి ముగ్గురు పిల్లలని,అందరికీ వివాహాలయ్యా అని మృతుని భర్త రామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

# గత సంప్రదాయాన్ని కొనసాగిస్తూ విలేకరుల పాసులు జారీ చేస్తాం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచ లం/ ఎప్రిల్ 4/ అక్షరం న్యూస్ : భద్రాచలం జరిగే సీతారా ముల కళ్యాణం పట్టాభిషేకంకు హాజరయ్యే విలేకరులకు జిల్లా యంత్రాంగం పాసులు జారీ చేస్తుందని, దీనిపై ఎటువంటి భయాందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఎంతోకాలంగా విలేకరులు రాముడి సేవలో ఉంటూ భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారికి ఏడాది కూడా గతంలో ఏ విధంగా శ్రీరామనవమి పాసులు జారీ చేశారు అదే విధంగా ఈ ఏడాది కూడా సమాచార శాఖ ద్వారా విలేకరులకు పాసులు పంపిణీ చేస్తారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవానికి విలేకరులకు పాసులు పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల తెలియజేయడంతో భద్రాచలంలోని విలేకరులు విలేకరుల సంఘాలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరకట్ట పనులు ఎందుకు ఆగాయో మంత్రి సమాధానం చెప్పాలి..

## సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 4/ అక్షరం న్యూస్ : భద్రాచలం పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నానని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పనులు ఎందుకు ఆగాయో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు భద్రాచలం పర్యటనలో భాగంగా పనులను పరిశీలించి అధికారులను కరకట్ట నిర్మాణం పనులు ఆలస్యం పై ఆరా తీసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు ఎందుకు మంజూరు చేయట్లేదో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రశ్నించారు. కరకట్ట నిర్మాణం పనులు ఆగటానికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఒక కారణమైతే కాంట్రాక్టర్ కు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారని ఆ విషయం తెలియదా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులను సత్వరమే మంజూరు చేసి కరకట్ట పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మే నెల చివరి నాటికి కరకట్ట పనులు పూర్తి కాకపోతే జూన్లో వచ్చే వర్షాలు, వరదలకు భద్రాచలం పట్టణం ముంపుకు గురవుతుందని ఉందని, తక్షణమే కరకట్ట నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరింఎం చిన .. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్ : దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం శ్రీమతి అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు శ్రీమతి లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ఘనత రేవంత్‌రెడ్డిదే...

## కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా సన్న బియ్యం పథకం ప్రారంభం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -04(అక్షరం న్యూస్ )

దేశంలో మొట్టమొదట సారిగా సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని ముస్తాబాద్ మండలం కొండపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు.. గ్రామం లో రేషన్ దుకాణలా వద్ద సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంత రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి ప్రారంభించి లబ్ధిదారులకు అంద చేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూఇందిరమ్మ రాజ్యం లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఏరాష్ట్రంలో ఏ ప్ర భుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుం బాలకు సన్న బియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం మెనిఫెస్టోలో లేని పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారని తెలి పారు. గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమం లో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు, పోతుగల్ మార్కెట్ కమిటీ క్యారం రాజు మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బోంధుగుల దేవి రెడ్డి , తాజా మాజీ సర్పంచ్ తనయుడు యారటి కరుణాకర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వంగమోహన్ రెడ్డి సీనియర్ నాయకులు తాటిపల్లి పద్మ రెడ్డి వట్టిమల్ల రాజేశం గంత సాయికుమార్ యారటి భరత్ యారతి మహేష్, బాను తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సైగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




కరీంనగర్ /చిగురుమామిడి/ ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సందబోయిన శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్ఐ బండి రాజేష్ విఆర్ కు బదిలీ అయ్యారు.

# శ్రీరామనవమి పట్టాభిషేకం పై రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి తుమ్మల




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్ : అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి


## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రేషన్‌కార్డు లబ్ధి దారులందరు వినియోగించుకోవా లని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ మండలము లోని చిప్పల పల్లి గ్రామం లో చౌక ధరల దుకాణంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకుల తో కలిసి బియ్యం పథకాన్ని ప్రారంభించారు, కార్డుదారురాలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి,పథకం ను అమలు చేసారని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి ముస్తాబాద్ ఫ్యాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, కొండం రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ వెలుముల రాంరెడ్డి, గాడిచర్ల దేవయ్య, కోమట రాజమల్లు కంచర్ల రాజలింగం, జంగ ప్రభాకర్ ముచ్చర్ల శ్రీనివాస్, గాడిచర్ల రామచంద్రము శ్రీనివాస్, బాద నరేష్, భరత్, మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమివేడుకలకు విస్తృతపర్పాట్లు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అ త్యంత పురాతనమైన రామాలయంలో శ్రీ రామ నవమివేడుకలను అత్యంత వైభవం గా నిర్వహించేందుకు స్థానిక ఆలయ కమి టీ సిద్ధి వారి పరివారం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది ప్రతి ఏటా శ్రీరామనవమినీ పుర స్కరించుకొని ఆలయానికి రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం స్వామివారిఉత్సవాల్లో భా గంగా రథసప్తమి సందర్భంగా రథాన్ని అం దంగా ముస్తాబు చేయించారు దీంతో ఈ సంవత్సరం సీతారాముల కళ్యాణంను అ త్యంత వైభవపేతంగా నిర్వహించేందుకు సిద్ధి వారిపరివారం ఏర్పాట్లలో నిమగ్న మ య్యారుఆదివారంసీతారాముల కళ్యాణం సోమవారం సాయంత్రం ఎడ్ల బండ్ల ప్రదర్శ నబుధవారం వేణుగోపాలస్వామి ఆలయం లో శ్రీకృష్ణుని కళ్యాణోత్సవం శుక్ర వారం రా త్రి రథోత్సవం ఘనంగా జరుపుతారని సిద్ధి వారి పరివారం ఐన సిద్ధి రామకిషన్ గుప్త సిద్ధి రాజేశ్వర్ గుప్త సిద్ధి శంకర్ గుప్త లు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలి పారు ఈనెల6నఆదివారంఉదయం 6 గం టల నుండి పంచామృతాములచే కార్యక్ర మాలు నిర్వహిస్తారని అనంతరంశ్రీ సీతా రాముల కళ్యాణాన్ని వేద బ్రాహ్మణులచే జ రిపిస్తారని తెలిపారు శ్రీ రామనవమి పర్వ దినాన ఉదయం ఆలయంలోని లక్ష్మణ స హిత సీతారామచంద్ర మూల విరాట్టులకు పంచామృత అభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు పూజల అనం తరం భక్తులకు దర్శనాన్ని కల్పించనున్నా రు అభిజిత్ లగ్న ముహూర్తంలో సీతారా ముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నారు అన్నదా న కార్యక్రమం అనంతరం ముత్తయిదువ లు సువాసినిల ఆధ్వర్యంలో మంగళ హార తులు ఊరేగింపు రథ ప్రతిష్ట రథ హెూమం నిర్వహిస్తారు తర్వాత స్వామివారి రథోత్స వాన్ని పట్టణ ప్రధాన రహదారిలో ఊరే గింపుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్ధివారి పరివారం ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ కార్యక్రమఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు సిద్ధి పరివారం సిద్ధి రామకిషన్ గుప్తా సిద్ధి రాజేశ్వర్ గుప్తా సిద్ధిశంకర్ గుప్త లు తెలి పారు.

## పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలని సుప్రీంకోర్టు ఆదేశాల పట్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల హర్షం.



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహా రెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంభందించిన భూమిలను ఆనాడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పరిరక్షిస్తే ఈనాటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా చదును చేస్తూ మూగజీవాల ఉసురుపోసుకున్నటువంటి తీరుకనబడుతుంది అన్నారు., ఎలాంటి అటవీ అనుమతులు లేకుండా అందులో దాదాపు 100 ఎకరాల్లో చెట్ల నరికివేసిన పద్ధతిని సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టిందని,అన్నారు, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు పనులు ఆపాలని ఆదేశించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయమని, విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వలన ఈ సానుకూల తీర్పు వచ్చిందని, ఈ అంశంపై విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ గారు పూర్తిగా మద్దత్తుగా నిలిచామని అన్నారు సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, చిన్న అంజిరెడ్డి, యండి. జహంగీర్, పల్లె సత్యం, అనమేని ఆంజనేయులు, మెంగని కరణ్, యండి.కరీం, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ లను పేదలు సద్వినియోగించుకోవాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :

సీఎం రిలీఫ్ ఫండ్ లను పేదలు సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కిస్మత్ పూర్ కు చెందిన ఎలుగని రాధికకు రూ.50 వేలు, ఫిరాన్ చెరువుకు చెందిన గుంజ పద్మకు రూ.45 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరయ్యాయి. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం మాజీ మేయర్ మహేందర్ గౌడ్ తో కలిసి అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో అర్హులైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్లు అందించేందుకు చొరవ చూపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకరి సురేష్ గౌడ్, క్యాతం పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 వ తేదీన శ్రీ సీతారాముల వారి కళ్యాణం - ఆహ్వానం

**ఆహ్వానించిన వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు అధ్యక్షులు వోలం యాదగిరి అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 6 న శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని, ఈ సంవత్సరం కూడా కళ్యాణం అల్కాపురి టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ పార్క్(రోడ్ నెంబర్ 25) లో జరుగుతుందన్నారు. మణికొండలో నివసించు ప్రజలందరూ ఈ లోక కళ్యాణము తిలకించి, తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదము స్వీకరించాలని కోరారు.







## ఉత్సాహంగా నవ జ్యోతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-04(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక నవ జ్యోతి పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు అలరించాయి .పాఠశాల కరస్పాండెంట్ కె జె ప్రకాష్ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో ముందు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నా మన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్ ఎక్స్పో, క్రీడా, సాంస్కృతిక, నేషనల్ ఒలంపియాడ్స్, మహనీయుల, పర్వదినాల నిర్వహణ తదితర అన్ని అంశాలలో అగ్రభాగాన నిలిచేలా నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లు గా ఎదగాలని ఆకాంక్షించారుతల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు.ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారుతల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారువిద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అందించారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లు గా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు





## స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండా అని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం పార్టీ స్థానిక నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో సందర్శించారు. స్థానిక ప్రజలు సమస్యలను వివరించారు. ప్రధానంగా పెరిగిన ఇంటి పన్నుల సమస్య, దానిపై ప్రశ్నిస్తే అధికారుల ప్రతిస్పందన తీరు పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, అందుకు భిన్నంగా ఏర్పరచిన కారణంగా, ఈ ప్రాంతంలో చిన్న స్థలంలో పెద్ద ఇండ్లు ఉన్న కారణంగా తరచూ డ్రైనేజీ సమస్య తలెత్తుతుందని వాపోయారు. ఈ ప్రాంతంలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, వీరికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి ట్యాంకర్స్ సదుపాయం కూడా సరిగ్గా లేదని తెలిపారు. ఈ కారణంగా ప్రైవేట్ ట్యాంకర్ల మీద ఆధారపడుతున్నట్లు వివరించారు. వాహన దారులు ఇక్కడి పెద్ద రహదారిపై అతివేగంగా వెళుతున్న దరిమిలా సదరు రహదారిను దాటడానికి వయోజనులు పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ఇక్కడ రహదారీపై జీబ్రా క్రాసింగ్ పెట్టడం ఎంతైనా అవసరం ఉందని స్థానికులు తెలిపారు. షేక్ పేట నుంచి పుప్పాలగూడ మీదగా వెళ్లే ఆర్టీసీ బస్సులు బస్టాండ్ వద్ద నిలుపుతున్నారు కానీ పుప్పాలగూడ మీదుగా షేక్పేట్ వెళ్లే బస్సులను ఆపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పై విషయాలలో సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే బీఆర్ఎస్ తరపున మరింత పోరాడి పరిష్కరించేందుకు చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు, బుద్దోలు బాబు, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, శ్రీనివాస్ చారి, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, బాలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియో పోలీస్ భూముల్లో ఈకో పార్కును ఏర్పాటు చేయాలి




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలం వేసిన కోకాపేట నియో పోలీస్ భూములను తిరిగి ఈకో పార్కుకు కేటాయించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు నియో పోలీస్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. కంచె గచ్చిబౌలీ భూముల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, ఐటీ కంపెనీల నిర్మాణానికి పూనుకున్న ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కోకాపేట భూములను వేలం వేసినప్పుడు పర్యావరణంపై లేని ప్రేమ కంచె గచ్చిబౌలి భూములపై ఎందుకని మండిపడ్డారు. కోట్లాది రూపాయల ముడుపులు తీసుకొని మై హోమ్, రాజపుష్ప లాంటి సంస్థల కు భూములను కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా నిరుద్యో గుల కోసం ప్రభుత్వం చేస్తున్న పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## తైబజార్ వేలంను వ్యతిరేకిస్తున్నాం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 04/అక్షరం న్యూస్ :

భారత పార్లమెంట్ చట్టం - 2014 ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తాయి బజార్ వేలంను వ్యతిరేకిస్తున్నట్లు ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావులు అన్నారు. ఈ సందర్భంగా చేపడుతున్న అక్రమ వసూళ్లను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిరు వీధి వ్యాపారుల రక్షణార్థం, వారి జీవనోపాధి సరళంగా సాగడానికి అనుకూలంగా భారత పార్లమెంట్ యాక్ట్ 2014 ను అమలు పర్చడం జరిగిందన్నారు. ఆ చట్టానికి పూర్తి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 2020 సంవత్సరంలో జూన్ నెల 10 వ తేదీన గవర్నమెంట్ ఆర్డర్ 89 విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. మణికొండ మున్సిపాలిటీ వారు తలపెట్టిన తాయి బజార్ వసూళ్లు చట్ట విరుద్ధమని, వీధి వ్యాపారుల రక్షణ పేరుతో వారిని భక్షిస్తున్నారన్నారు. కావున మణికొండ మున్సిపాలిటీ యాక్షన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉపేందర్నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, కమిటీ సభ్యులు బొడ్డు శ్రీధర్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న యువకుడు మృతి మరొకరికి గాయాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.

ఎన్ టి పి సి పరిధిలోనికి బి పవర్ హౌస్ గడ్డ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించగా లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసామని ఎన్ టి పి సి ఎస్ ఐ 2 మానస తెలిపారు. ఎస్సై మానస తెలిపిన వివరాల ప్రకారం ఎన్డీకొండ అభిరామ్ తండ్రి పేరు పవన్ కుమార్, 18 సంవత్సరాలు నివాసం లక్ష్మీ నగర్ ,కరీంనగర్ అనే వ్యక్తి మంచిర్యాలలో డి మార్ట్ లో సేల్స్ భాయిగా పనిచేస్తు అక్కడే ఉంటూ గురువారం రాత్రి తన యొక్క బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ %ఖ్రూ08+ఖీ%7278 పై అతని స్నేహితుడైన పెద్దూరి అభిరామ్ 17 సంవత్సరాలు నివాసం మంచిర్యాల తో కలిసి తన స్వగ్రామం కరీంనగర్ కి వెళ్తుండగా మార్గమధ్యలో ఎన్టీపీసీ బి పవర్ హౌస్ గడ్డ వద్దకి రాగానే రాత్రి అందాజ 11 గంటల సమయంలో %ూూ39ఖఖ%4696 గల లారీ డ్రైవర్ గాది రాంబాబు తన లారీ అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి ఎడమవైపు నుంచి అభిరామ్ మోటార్ సైకిల్ ని ఢీ కొట్టగా అభిరామ్ లారీ చక్రాల కింద పడి తీవ్ర గాయాలు కాగా వెనక కూర్చున్న పెద్దురి అభిరామ్ ఎడమ కాలు నుజ్జునుజు కావడంతో వారిని వెంటనే గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే దీకొండ్ అభిరామ్ చనిపోయినాడు. ఫిర్యాదు మేనమామ హనుమాన్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ 2 మానస గారు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609